

బర్డ్‌ఫ్లూ... అలర్ట్..!

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | ఫిబ్రవరి 13, 2025 | www.navatelangana.com

- మూడు చెక్ పోస్టులు ఏర్పాటు
- ప్రత్యేక బృందాలతో పరిశీలన
- చికెన్ తినొద్దు :నిపుణులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బర్డ్‌ఫ్లూ తెలుగు రాష్ట్రాలను వణికిస్తోంది. పది రోజులుగా కోళ్లు బర్డ్ ఫ్లూతో చనిపోతుండడంతో దానిని నివారించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో ఈ వైరస్ పెద్ద ఎత్తున సోకడం కోట్లాది కోళ్లు చనిపోవడంతో అక్కడి నుండి సరఫరా అయ్యే కోళ్లను తెలంగాణకు రాకుండా ఇక్కడ అధికారులు అడ్డుకుంటున్నారు. ఈ మేరకు రాష్ట్ర సరిహద్దులో ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్, వాడపల్లి, కోదాడ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్కడ నుండి కోళ్లు, కోడిగుడ్లు రాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నారు. కోళ్ల రవాణాను పూర్తిగా అడ్డుకొని వెనక్కు పంపిస్తున్నారు. ఆ వైరస్ తెలంగాణలో వ్యాప్తి చెందకుండా పశుసంవర్ధక శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం కోళ్లకు వైరస్ సోకడంతో ఈ వైరస్ భవిష్యత్తులో మనుషులు కూడా సోకే అవకాశం ఉండడంతో ఆ వైరస్ అరికట్టాలని ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ గుడ్ల ధరలు పడిపోయాయి. షాపులలో గిరాకి లేక వందలాది మంది కార్మికులు ఖాళీగా ఉంటున్నారు.

ప్రత్యేక బృందాలతో పరిశీలన

బర్డ్ ఫ్లూ నివారణకు పశుసంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రత్యేక బంధాలను ఏర్పాటు చేసి పౌల్ట్రీ ఫామ్ లను పరిశీలిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 200కు పైగా ఉన్న పౌల్ట్రీ పాములను సందర్శించి కోళ్ల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటున్నారు. పౌల్ట్రీ లో ఎన్ని కోళ్లు ఉన్నాయి, చిక్స్ ఇచ్చిన కంపెనీ పేరు సీడ్ సరఫరా చేసే కంపెనీ పేరు, వారి ఫోన్ నెంబర్లు, ఎన్ని కోళ్ళు షెడ్ సామర్థ్యం, చనిపోయిన కోళ్ల వివరాలు తెలుసుకుంటున్నారు. ఆ వివరాలను రాష్ట్రస్థాయి యాప్‌లో అప్లోడ్ చేస్తున్నారు. చనిపోయిన కోళ్లలో బర్డ్ లక్షణాలు లేక ఆర్డీ లక్షణాలు ఉన్నట్లు కనిపిస్తే శాంపిల్స్ సేకరిస్తున్నారు ఆ శాంపిల్స్‌ను హైదరాబాద్ లోని వెటర్నరీ బయాలజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కు పరీక్షల నిమిత్తం పంపిస్తున్నారు. జిల్లాలో ఎక్కడైనా కోళ్లకు సోకినట్లు తెలిస్తే అక్కడికి రాపిడి రెస్పాన్స్ టీం లు వెళ్లి చికిత్స అందిస్తున్నారు ఆ టీంలో పశు వైద్యుడు తో పాటు ఇద్దరు పారా వెటర్నరీలు,ఇద్దరు సహాయకులు ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి కోళ్లు రాకుండా సాగర్, వాడపల్లి, కోదాడ వద్ద రామాపురం లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిఘా ఉంచారు.

కోళ్లకు ఎప్పటికప్పుడు చికిత్స అందిస్తున్నాం
కోళ్ల వెంకటేశ్వర్లు.. పౌల్ట్రీ ఫామ్ యజమాని

తమ ఫౌల్ట్రీ ఫామ్ లో 10 వేలకు పైగా కోళ్లు ఉన్నాయి. ప్రతి 40 రోజులకు ఒక సారి చికెన్ షాప్ లకు విక్రయిస్తున్నాం. బర్డ్ ఫ్లూ కారణంగా అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయి. గిరాకి లేకపోవడంతో ధర కూడా పూర్తిగా తగ్గిపోయింది. ఎక్కువ రోజులు పౌల్ట్రీ ఫామ్ లో కోళ్లు ఉండటం వల్ల అనారోగ్యాల పాలౌవుతున్నాయి. వైద్యుల సహకారంతో ఎప్పటికప్పుడు కోళ్లకు వైద్య సేవలు అందిస్తున్నాం. బర్డ్ ఫ్లూ వైరస్ సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

గిరాకీ పడిపోయింది
జాని పాషా చికెన్ సెంటర్ నిర్వాహకుడు

బర్డ్ ఫ్లూ వైరస్ వచ్చిందని ప్రచారం జరుగుతోంది. గత 15 రోజులుగా గిరాకీ లేక ఇబ్బందులు పడుతున్నాం. గతంలో కిలో చికెన్ 220 ధర ఉండేది. ఇప్పుడు 166 రూపాయలకే అమ్ముతున్నాం. గతంలో రోజు 500 నుంచి 600 కిలోల చికెన్ అమ్మేవాళ్ళం. ఇప్పుడు 50 కిలోలు కూడా అమ్మటం లేదు. మా షాప్ లో 5 గురు పని చేస్తున్నారు. ఇప్పుడు వారి కూలీ కూడా గిట్టడం లేదు. అందుకే ఇద్దరి తోనే షాప్ నడుపుతున్నాం.

వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించాలి

- పెండింగ్ క్లెయిమ్స్ ను వెంటనే పరిష్కరించాలి
- రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరి రాములు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ బోర్డును వెంటనే నియమించాలని, బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆ సంఘం నల్గొండ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో నిర్వహించారు.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా,సహజ మరణం,శాశ్వత పాక్షిక అంగవైకల్యం తదితర సంక్షేమ పథకాలను బీమా కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పజెప్పాలని ఆలోచన చేస్తుందని అన్ని యూనియన్లు కొద్దిగా వెనకకు తగ్గిన పూర్తిగా విరమించుకోకపోతే కార్మిక వర్గ ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. వెల్ఫేర్ బోర్డు సైట్ అందుబాటులోకి వచ్చిన ఇంకా క్లెయిమ్స్ పరిష్కారం కాకుండా ఉండిపోయాయని వీటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాలు పోరాడుతుంటే ఉన్న వెల్ఫేర్ బోర్డు నే నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెల్ఫేర్ బోర్డులో 5600 కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని వాటిని కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ఇష్టం వచ్చినట్లుగా దుబారా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ అనుమతి లేకుండా బోర్డు నిధులు ఖర్చు చేయరాదని నిబంధన ఉన్న పాటించడం లేదని ఆరోపించారు. బోర్డు ద్వారా అమలవుతున్న ఈ పథకాలను బీమా కంపెనీలకు అప్పచెప్పితే బోర్డు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని సెస్సునిధులు వసూలు చేయరని దీనివలన బీమా కంపెనీల అధికారులకు ఏజెంట్లకు కమీషన్స్ తప్ప కార్మికులకు ఏ రకమైన ప్రయోజనం ఉండదని అన్నారు ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, ఎస్ కె బషీర్, పోలే సత్యనారాయణ,బి దయానంద్, వరికుప్పల ముత్యాలు, అవుట రవీందర్, ఎస్ సైదాచారి, కత్తుల శంకర్, బివెంకటయ్య యాదయ్య, వెంకట్ రాములు, చిరంజీవి,ఎస్.కె హుస్సేన్, వెంక్రటావు, మల్లేష్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

- చెర్వుగట్టు అలయ అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పూజలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని గోపులాయపల్లి గ్రామంలో శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని స్వామివారి పల్లకిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెర్వుగట్టు ఆలయ అభివృద్ధి పనులకు టెండర్లు పలిచామని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. చెర్వుగట్టు జాతర తర్వాత ఈ ప్రాంతంలో రెండో పెద్ద జాతర వారిజాల వేణుగోపాలస్వామి వారి జాతర అని ఈ ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. స్వామివారి కళ్యాణోత్సవాలను కమనీయంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీకి, చైర్మెన్ మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ఆలయానికి కూతవేటు దూరంలోనే బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది కాబట్టి రాబోయే రోజుల్లో మరింత అద్భుతంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి కృష్ణమ్మను వేణుగోపాలస్వామి చెంతకు చేరుస్తామన్నారు. బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ద్వారా.. రాబోయే వారం పది రోజుల్లో దాదాపు నలభైవేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. వచ్చే మే నాటికి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పాలనను అందించి ప్రజల గుండెల్లో ప్రభుత్వాన్ని నిలబెడుతామన్నారు.



18న దళిత బంధు సాధనకు నిరసన ర్యాలీ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

రెండో విడత మంజూరైనా దళిత బంధు నిధులను విడుదల చేయాలని కోరుతూ నలగొండ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవనం నుండి క్లాక్ టవర్ మీదుగా అంబేద్క విగ్రహ భాస్కర్ టాకీస్ వరకుజరిగే నిరసన ర్యాలీలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దళిత నాయకులు బొర్ర సుధాకర్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున కోరారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భావనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంద్వారా నల్గొండ నియోజకవర్గం లో ప్రొసీడింగ్స్ ఇచ్చి మంజూర అయ్యిన 1050 మంది నిరుపేద దళితుల లబ్ధిదారుల ఖాతాలో రూ.మూడు లక్షలు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల నిలిపి వేశారని తిరిగి కోడ్ ముగిసినందున కేటాయించిన డబ్బులను వెంటనే విడుదల చేయాలనిడిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గల్లో ఇటీవల విడుదల చేశారాని అన్నారు. మిగతా నియోజకవర్గాల్లో కూడా విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళనలు పెద్దఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత నాయకులు కందుల లక్షమయ్య బడుపుల శంకర్ పాల్గొన్నారు

మహిళా భద్రతే షీటీం ప్రధాన లక్ష్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

బాలికల, స్త్రీల భద్రతే షీటీం ప్రధాన లక్ష్యమని ఏఎస్ఐ షరీఫ్ అన్నారు. బుధవారం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీటీం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా దుష్పరిణామాలపై విద్యార్థు లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాల్లో షీటీమ్స్ ప్రతిరోజు పనిచేస్తుందన్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ మహిళలు తమపై జరుగుతున్న దాడులను షీటీం బృందాలకు తెలియచేయడానికి వెనుకాడవద్దని, ధైర్యంగా ముందడుగు వేసి తమను తాము రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు మధు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా 1104 విద్యుత్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

1104 విద్యుత్ యూనియన్ సంఘం 75వ ఆవిర్భావ వేడుకలను బుధవారం పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎండి.షఫిఖాన్ యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. యూనియన్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటం చేసిందన్నారు. విద్యుత్ కార్మికులు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి డి.నరేందర్‌రెడ్డి, సీతారాములు, మోతిలాల్, గౌస్, సురేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామ్మూర్తి, కృష్ణ, రాంరెడ్డి, పర్వతాలు, కార్మికులు తదిరతులు పాల్గొన్నారు.

ప్రపంచాన్ని సైన్సు వైపుకు మళ్లించిన మహనీయుడు డార్విన్



నవతెలంగాణ-నకిరేకల్

అజ్ఞానం, అశాస్త్రీయత, అంధ మతవిశ్వాసాలురాజ్యమేలుతున్న పద్దెనిమిదో శతాబ్దం పూర్వార్థంలో జీవుల పోరాటం, రూపాంతరం, సుస్థితరతను ప్రకృతి ఆధారంగా పరిశోధించి జీవపరిణామ సిద్ధాంతంతో ప్రపంచాన్ని సైన్సు వైపుకు మళ్లించిన మహనీయుడు చార్లెస్ డార్విన్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో డార్విన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డార్విన్ వ్యక్తిత్వాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు విజేతలుగా ఎదగాలన్నారు. డార్విన్ డే' పై నిర్వహించిన వక్తృత్వ పోటీలో గెలుపొందిన భవాని, సుప్రియ, సమ్రీన్ లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శంకర్, హరిత, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, ఉపేందర్, శివశంకర్, నర్సింహాచారి, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తీక్ పాల్గొన్నారు.

బదిరుల విద్యార్థులకు అన్నదానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మండల పరిధిలోని జేత్యా తండా వద్ద ఉన్న సోలిదార్ తెలంగాణ బదురుల పాఠశాలలో బుధవారం యాదాద్రి ఇన్ఫ్రా ఆధ్వర్యంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మిరాకిల్స్ టీం అధ్యక్షులు జక్కా విష్ణు వర్ధన్ రెడ్డి సమక్షంలో 80 మంది విద్యార్థులకు రెండు పూటల పండ్లు భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కంపెనీ ప్రతి నెల రెండు విడతలుగా స్వచ్ఛంద సేవా కర్యక్రమాలు చేపడతామని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ,దుప్పట్లు వంటివి కూడా అందజేస్తామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో సభ్యులు రేణుక, సత్యనారాయణ, లక్ష్మయ్య, శ్రీనివాస్ ,నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, వినోద్, చంద్రయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు



నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. మిషన్ పరివర్తన్ - యువతేజంకార్యక్రమంలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ మైదానంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు నిరంతరం విజయం సాధించేందుకే ఆటలు ఆడాలన్నారు. క్రీడాకారులకు నిరుత్సాహం అనేదాన్ని దరిదాపులకు కూడా రానీయవద్దని సూచించారు. ఏ ఆటల్లో అయినా ఆత్మస్తైర్యంతో ముందుకు సాగాలని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. ప్రతి నిమిషం కూడా ఆటలో రాణించేందుకు మెళకువలను అవగతం చేసుకోని ఆటప్రదర్శించాలన్నారు. ఆటల్లో నిరుత్సాహపరితే ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు వీరబాబు, నాగార్జున, జనార్ధన్‌గౌడ్, ఎస్ఐలు లోకేష్, సైదిరెడ్డి, శేఖర్, గోపాల్‌రావు,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, ఎంఈవో బాలు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, షాహీద్, లెనిన్,మురళి, లచ్చయ్య, క్రీడా మైదానం నిర్వాహకులు ఏచూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండల స్థాయి వాట్సాప్ పాటల పోటీలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ మహాశివరాత్రి సందర్భంగా వాట్సాప్ లో పాటల పోటీలు నిర్వహిస్తుమన్నామని ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్ , కర్నాటి నరేష్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 25 లోపు ఒక మంచి పాటని ఆలపించి ఆ వవీడియోను 9705717176, 9299552066 నెంబర్స్‌కి వాట్సాప్ చేయాలని తెలిపారు. దైవ భక్తి, దేశ భక్తి గీతాలకు ప్రాధాన్యత ఇస్తామని, గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామని తెలిపారు. నకిరేకల్ మండలానికి చెందిన ప్రజలు అందరూ పాల్గొనచ్చని తెలిపారు.

వైభవంగా తిరుమల నాథ స్వామి కల్యాణం

ప్రత్యేక పూజలు చేసిన జానారెడ్డి, జయవీర్



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మండలాల పరిధిలోని బోనూతల (కోనేటిపురం)హాలియా నుండి సాగర్ వెళ్ళే మార్గంలో కుంకుడుచెట్టుతండ గ్రామం తూర్పువైపున తిరుమల కొండపై వెలసిన తిరుమలనాథ స్వామి కల్యాణం బుధవారం వైభవంగా జరిగింది.ఆలయ చైర్మెన్ కల్లూరీ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మెన్ దండు బిక్షం ఆధ్వర్యంలో రాయప్రోలు మురళీ గురుస్వామి అయ్యగారు వేద మంత్రోచారణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారీ కల్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంఎల్ఏ జయవీర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి,నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమావత్ చందు, మాజీ ఉపసర్పంచ్ పాకాల ఎల్లయ్య,తుమ్మల పల్లి లలిత వెంకట్ రెడ్డి,సుంకి రెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి,నాయకులు తుమ్మపల్లి సుధాకర్ రెడ్డి,మెండే విష్ణుప్రియ సైదులు,గగ్గేనా పల్లి సాంబా రెడ్డి, తిరుమల యాదవ్ పగడాల, వడ్ల పల్లి నర్సిరెడ్డి,నాగరాజు, మెండే సైదులు, బైకానీ లక్షయ్య సల్ల అంజిరెడ్డి, తుమ్మల పల్లి సుధాకర్ రెడ్డి,మెగావత్ దశరథ నాయక్,రమావత్ శంకర్ నాయక్ భక్తులు పాల్గొన్నారు.

శ్రీ తిరుమలనాథ జాతరలో హెల్త్ క్యాంపు

కుంకుడు చెట్టుతండా బోనూ తల(కోనేటి పురం) గ్రామంలో వెలసిన శ్రీ తిరుమల నాథ స్వామి జాతర ప్రాంగణంలో బుధవారం పెద్దవూరప్రాథమిక ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో సుమారు రెండు వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు, దగ్గు, జలుబు, జ్వరం, ఒంటి నొప్పులకు మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సువర్ణ కుమారి, ఫార్మాసిస్టు, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన లోపంతో.. అపార్ నమోదు ఆలస్యం

- అపార్ ఐడితో సర్టిఫికెట్లు నిక్షిప్తం
- కొత్త విధానంతో నకిలీ సర్టిఫికెట్లకు చెక్

నవతెలంగాణ-నకిరేకల్

నూతన జాతీయ విద్యా విధానం 2020కి లోబడి అపార్ ఐడిని కేంద్రం ప్రవేశపెట్టింది. ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ ఎకౌంటు రిజిస్ట్రీని అపార్‌గా పిలుస్తారు. వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడి అనే విజన్‌ను అపార్ సాకారం చేస్తుంది. దేశవ్యాప్తంగా ప్రతి విద్యార్థికి 12 అంకెల అపార్ ఐడి ఉంటుంది. సదరు విద్యార్థి అకాడమిక్‌గా సాధించిన ప్రతి విజయం, ప్రతి స్కిల్, ప్రతి సర్టిఫికెట్ ఈ ఐడి కింద రేపోజిటరిలో ప్రత్యేకించిన అపార్ ఐడి కింద యూనిక్ గా స్టోర్ అవుతాయి. అంటే సింగిల్ ఫ్లాట్ ఫామ్ పై సదరు విద్యార్థి రికార్డు మొత్తం నిల్వ ఉంటుంది. రియల్ టైం లో వారి డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లను పరిశీలించుకోవచ్చు. అడ్మిషన్, రిక్రూట్‌మెంట్, జాబ్ అప్లికేషన్, ఎంట్రెన్స్ పరీక్షలు వంటి వాటికి హార్డ్ కాపీలు అవసరం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. సర్టిఫికెట్ల రికార్డు ప్రభుత్వ పర్యవేక్షణలో ఉంటుంది. కాలేజీల నుంచి నేరుగా అప్‌డెట్ అవుతుంది కాబట్టి నకిలీ సర్టిఫికెట్లకు ఛాన్స్ ఉండదు.

అపార్ నమోదు ఇలా

అపార్ ఐడి నమోదు పాఠశాల స్థాయిలో జరుగుతుంది. విద్యార్థి ఏ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారో అదే పాఠశాలలో తన ఆధార్ కార్డు తో పాటు తన తల్లిదండ్రుల ఆధార్ కార్డులను ఆయా పాఠశాల యాజమాన్యాలు స్వీకరిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, యాజమాన్యాలకు సహకరించినట్లయితే తగిన వివరాలు సమర్పించినట్లయితే వారి భవిష్యత్తుకు భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఉంటుంది.

నమోదులో ఎన్నో ఇబ్బందులు

అపార్ ఐడి పై అవగాహన లేక కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ కార్డులను సమర్పించకపోవడంతో పాఠశాలలో అపార్ ఐడి నమోదు



మందకొండిగా సాగుతుంది.దీనికి తోడు ఆధార్ కార్డులలో విద్యార్థుల పేర్లు, ఇంటి పేర్లు తప్పుగా ప్రచురితం కావడంతో నమోదులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.


ఉదాహరణకు జస్వంత్ అనే విద్యార్థి పేరు ఆధార్ లో JASHWANTH కు బదులుగా JESHWANTH అని ఉంది. అదేవిధంగా స్నేహిత అనే విద్యార్థిని పేరు ఆధార్ లో SNEHITHA కు బదులుగా SWEHITHA అని ఉంది. జనన ధ్రువీకరణ పత్రంలో పేర్లు కరెక్ట్ గా ఉన్న ఆధార్ లో తప్పుగా ప్రచురితం కావడంతో తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. ఆధార్‌లో కరెక్టు పేరు నమోదుకు మీసేవ కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ కేంద్రాలకు వెళ్తే నమోదు కోసం విద్యార్థుల తల్లిదండ్రులు బారులు తీరి ఉండటంతో నమోదుకు సుముఖత చూపడం లేదు.

మండలంలో నమోదు ఇలా

నకిరేకల్ మండలంలో 19 ప్రాథమిక, ఐదు ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక స్థాయిలో 1024 మంది విద్యార్థులకు 742 మంది విద్యార్థులతో 72.46% నమోదయింది. 6 నుండి 10వ తరగతి వరకు చదివే 1273 మంది విద్యార్థులకు గాను 555 మంది విద్యార్థులతో 43.60శాతం నమోదయింది. మూడు రెసిడెన్షియల్ పాఠశాలలో 1591 మంది విద్యార్థులకు గాను 612 మంది విద్యార్థులను నమోదు చేసి 38.47శాతం నమోదు జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 172 మంది విద్యార్థులకు గాను కేవలం 33 మంది విద్యార్థులను మాత్రమే నమోదు చేసి 19.19 శాతం నమోదు జరిగింది. ప్రైవేటు పాఠశాలలో 6750 మంది విద్యార్థుల గాను 2648 మంది విద్యార్థులతో 39.23శాతం నమోదు జరిగింది.

జిల్లాలో నకిరేకల్ మండలం మెరుగ్గా ఉంది

అపార్ ఐడి నమోదులో జిల్లాలో నకిరేకల్ మండలం మెరుగ్గా ఉంది. ఐడి నమోదులో టెక్నికల్ ప్రాబ్లమ్స్ చాలా ఉన్నాయి. ఆధార్ అప్డేట్ చేసిన తర్వాతనే నమోదు ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా జరుగుతుంది. విద్యార్థుల తల్లిదండ్రులు డిక్లరేషన్ ఇస్తేనే నమోదు చేయడం వల్ల కొంత ఆలస్యం అవుతుంది.



ఎం నాగయ్య, మండల విద్యాధికారి, నకిరేకల్.

పరీక్ష సామగ్రి అందజేత

నవతెలంగాణ-నూతనకల్



తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆర్థిక సహాయంతో అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుండ్ల సింగారం కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం లో 10వ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు బుధవారం పరీక్ష సామాగ్రిని ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్‌యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేసి చదివిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మూడ్ మోహన్ నాయక్ మరికంటి అశోక్, వినోద్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

యువతిపై పెట్రోల్ పోసిన యువకుడి రిమాండ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కోదాడ పట్టణంలో మంగళవారం తనను ప్రేమించడం లేదని ఓ యువతిపై పెట్రోల్ పోసి హత్యాయత్నం చేసిన కేసులో యువకుడిని అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై ముత్తయ్య తెలిపారు. ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం మోటమర్రి గ్రామానికి చెందిన యువతి హుజూర్‌నగర్‌లోని కోదాడ రోడ్డు నందు ఒక ప్రయివేటు ఉద్యోగం చేసుకుంటూ ఉంటోంది. తనను ప్రేమించడం లేదని అదే గ్రామానికి చెందిన సుందర్ ప్రమోద్ కుమార్ ఆమెపై పెట్రోల్ పోసి దాడి చేశాడని ఆయన తెలిపారు. దాడికి గురైన యువతి వాంగ్మూలాన్ని రికార్డ్ చేశామని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతరకు పటిష్ఠ బందోబస్త్

- 2000 మంది పోలీస్ బందోబస్తుతో పటిష్ట భద్రత
- 68 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- దొంగతనాల నివారణకు పోలీస్ స్పెషల్ టీమ్స్
- మహిళల రక్షణకు షీ టీమ్స్, మహిళా సిబ్బందిని నియమించాం
- జాతర ప్రాంగణంలో బెట్టింగ్ లు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చర్యలు
- 16 న తెల్లవారుజాము నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతరకు జిల్లా పోలీస్ శాఖ నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. బుధవారం పెద్దగట్టు జాతర జరిగే ప్రాంతాన్ని జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, స్థానిక సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్ఐ మహేశ్వర్ లతో కలిసి జాతర ప్రాంగణంలో పోలీసు భద్రత ఏర్పాట్లను, బందోబస్తు ఏర్పాట్లను, జాతర రూట్ మ్యాప్, గ్లోబల్ మ్యాప్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... జాతరకు వచ్చే భక్తుల యొక్క వాహనాలు నిలపటానికి ఏర్పాటు చేసిన భారీ పార్కింగ్ ప్రదేశాలను, సిబ్బంది వసతి, జాతరకు వచ్చి పోయే మార్గాలు, జాతర ప్రాంగణంలో బారికేడ్ ల ఏర్పాటు, దేవస్థానం రక్షణకు పూర్తి బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతరకు వచ్చిపోయే అన్ని మార్గాలలో భక్తుల వాహనాల వల్ల, భక్తుల రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. జాతర ప్రారంభమయ్యే 16 నుంచి నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి వద్ద నల్గొండ మీదుగా మిర్యాలగూడ హుజూర్నగర్ కోదాడ వైపు మళ్లించడం చేస్తున్నామని అలాగే విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ వద్ద హుజూర్నగర్ నల్గొండ వైపుగా మళ్లింపు చేస్తున్నామని తెలిపారు. వాహనాల మళ్లింపులు ఉంటాయి కాబట్టి వాహనదారులు ముందుగా గమనించాలని కోరారు.

2000 మందితో పటిష్ఠ బందోబస్త్

జాతర నిర్వహణకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని భద్రత చర్యలు తీసుకున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతరకు 2000 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట రక్షణ బందోబస్తు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఇతర జిల్లాల పోలీసు సిబ్బందిని కూడా ఉపయోగిస్తున్నాము, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు దైవదర్శన సౌకర్యం కలిగించడం పోలీసు ముఖ్య విధి అని తెలిపారు. జిల్లా యంత్రాంగం, ఇతర శాఖలతో కలిసి పని చేస్తామని తెలిపారు.

సీసీ కెమెరా నిఘాలో జాతర నిర్వహణ

జాతర ప్రాంగణంలో 68 సీసీ కెమెరాలతో నిఘా ఉంచామని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసి 24 గంటలు నిఘా ఉంచుతామని తెలిపారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ స్పెషల్ టీమ్స్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిబ్బంది, టెక్నికల్ టీమ్స్, క్రైమ్ కంట్రోల్ టీమ్స్ ను ఏర్పాటు చేశాం అన్నారు, ప్రత్యేక టీమ్స్ సిబ్బంది మఫ్టీలో తిరుగుతూ అనుమానితులను, కొత్త వ్యక్తులను గుర్తించి దొంగతనాల నివారణకు కృషి చేస్తారని తెలిపారు. మహిళల భద్రతకు సంభందించి షీ టీమ్స్ సిబ్బంది అందుబాటులో ఉంటారు, షీ టీమ్స్ సాధారణ భక్తుల్లాగా ప్రజల్లో కలిసిపోయి మహిళల పట్ల అసభ్యకరంగా ఎవరైనా ప్రవర్తిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాతర ప్రదేశంలో పోలీస్ కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని అత్యవసర సమయంలో పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవడానికి పోలీస్ హెల్ప్ లైన్ సెంటర్లను లేదా అందుబాటులో ఉన్న పోలీసులను సంప్రదించవచ్చని కోరారు. ఎవరైనా తప్పిపోయినట్లయితే కంట్రోల్ రూమ్ ద్వారా సహాయం పొందవచ్చు అని అన్నారు. చెరువు నిండుగా ఉన్నందున చెరువు వైపు ఎవరు వెళ్లకుండా భారీకెడ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లల, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, సీఐలు శ్రీను, రఘువీర్, వీర రాఘవులు, ఎస్సైలు సాయిరామ్, శ్రీకాంత్, బాలు నాయక్, వీరయ్య, సిబ్బంది ఉన్నారు.

ఎదుగుదల లేని యాసంగి పైర్లు

- రెండడుగుల ఎత్తు.. చిన్న కంకులు
- దిగుబడిపై రైతుల్లో ఆందోళన



నవతెలంగాణ-మునగాల

యాసంగిలో సాగు చేసిన కొన్ని రకాల వరి పైర్లలో ఎదుగుదల లోపించటంతో పాటూ ముందుగానే ఈనుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు నాటి సుమారు 50నుంచి 60 రోజులు కావస్తున్నా వరి పొలం రెండు అడుగుల పొడవు కూడా పెరగ లేదని రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి కనిపించలేదని రైతులు పేర్కొంటున్నారు. ఏ కారణం చేత పంటలో ఎదుగుదల లోపించిందో తెలియక రైతులు దిగులు చెందుతున్నారు. విత్తన లోపమా లేక వాతారణ పరిస్థితుల ప్రభావమా అనేది రైతుకు ప్రశ్నార్థకంగా మారింది. అసలు వరి పైర్లలో పెరుగుదల లోపిస్తే దిగుబడి ఎలా వస్తుందనే అనుమాలు రైతులను వెంటాడుతున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ముందస్తుగా నాటిన కొన్ని రకాల పొలాలు కూడా ఈనుతున్నాయని రైతులు అంటున్నారు. ఈనిన కంకికి బెత్తెడు కూడా ఎన్ను రావటం లేదని మొత్తు కుంటున్నారు. ఈ ఏడాది చెర్వులు కుంటలు నిండటంతో పాటు సాగర్ ఆయకట్టుకు రెండవ పంటకు నీటిని విడుదల చేయటంతో వరి సాగువిస్తీర్ణం బాగా పెరింగి ఈ యాసంగిలో మండలంలో ఆయకట్టు, ఎత్తిపోతల పథకాలు, చెర్వులు, బోరు బావుల కింద 20 వేల ఎకరాల్లో వరి పంటలు సాగు చేసినట్లు సమాచారం. సన్న వడ్లకు గత కొంత కాలంగా డిమాండ్ పలుకుతుంది. సన్నాలకు 500 వందల బోనస్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో పాటు వీటి కోనుగోలుకు మిల్లర్లు కూడా మరింత ముందుకు రావటంతో సన్న రకాలపై ఆశక్తి పెరిగింది. సన్న బియ్యాలకు మన దేశంతో పాటు ఇతర దేశాల్లో కూడా వినియోగం బాగా పెరిగింది. దీంతో ప్రయివేటు వ్యాపారులయితే రైతుల కల్లాల వద్దకే వచ్చి పచ్చి ధాన్యానే కోనుగోలు చేసుకు పోతున్నారు. రైతులకు ధాన్యం ఆరబోసే శ్రమ తగ్గి పోతుంది. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ మద్దతు ధరలకు మించి రేటు రావటంతో అన్ని రకాలుగా సన్నాలే సాగే బాగుంటుందని నాటు పెట్టారు. నెలలు గడుస్తున్నా పైరు పెరగక పోవటంతో రైతుల సన్నాలపై పెట్టుకున్న ఆశలు నీరుగారి పోయాయి. దిగుబడులు అంతంత మాత్రమేనని రైతులు పేర్కొంటున్నారు. ఆశించిన దిగుబడులు వచ్చేది కష్టమే అంటున్నారు. ఇప్పటికే ఎకరానికి 20 నుంచి 25వేల వరకు వ్యవసాయ పెట్టుబడులు పెట్టామని తెలుపుతున్నారు. సరైన పంటలు పండకపోతే చేసిన అప్పులు ఎలా తీర్చేదని మదన పడుతున్నారు. కొన్ని రకాల సన్నాలు ఎత్తు పెరగక పోవటం తొందరగా ఈనటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆశించినంత దిగుబడి రావటం అనుమానమే అంటున్నారు.

ఇటీవల మండలంలోని తాడువాయి, వెంకట్రాపురం ఇంకా ఆకుపాముల గ్రామాలలో త్వరగా ఈనుతున్న పొలాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పలువురు శాస్త్రవేత్తలు పరిశీలించారు. నవంబరు 15కు ముందు వరి నారు మడి చల్లుకోవటం లేదా వాతావరణ పరిస్థితుల కారణంగానే పంటలో కంకులు వస్తున్నాయని రైతులకు సూచించారు. కంకులు రావటాని గల కారణం చలే అని తెలిపారు.

అంకూర్ విత్తనాలు పెట్టాను: కందగట్ల సాంబయ్య (రైతు - ఆకుపాముల)

అంకూర్ కంపెనీకి చెందిన శ్రీ101 వరి విత్తనాలు నాటాను. ఆ రకం విత్తనాలు ముందుగా ఈనుతు న్నాయి. వరిపైరు రెండు అడుగులే పెరిగింది. శాస్త్రవేత్తలు చూశారు వాతావరణ పరిస్థితులు సీడ్ సమస్య కూడా వుండవచ్చని చెప్పారు. దిగుబడులు తగ్గే అవకాశం వుందని తెలిపారు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మెన్ దోసపాటి గోపాల్

నవతెలంగాణ-సూర్యాపేట

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మెన్ దోసపాటి గోపాల్ తెలిపారు. బుధవారం స్థానిక 45 వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యానగర్ నందు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కు అభినందనలు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ నందు కోటి రూపాయల విలువ చేసే అత్యాధునిక పరికరాలతో సురక్షితమైన కంటి ఆపరేషన్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గండూరి కృపాకర్ మాట్లాడుతూ వార్డు లోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కంటి పరిక్షల అనంతరం కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్ లు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 45 వ వార్డులో గండూరి పావని కృపాకర్ దంపతులు ప్రజలకు అందుబాటులో వుండి నిత్యం పేదలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నూకల వెంకటరెడ్డి, జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, మీలా వంశీ, వెంపటి శభరినాథ్, బండారు రాజా, కుమ్మరికుంట్ల లింగయ్య,భావ్ సింగ్, నూక వెంకటేశం గుప్త, మిర్యాల సుధాకర్, బెజగం ఫణి, వుల్లి రామాచారి, బొమ్మగాని



సైదులు, ముద్ద భిక్షపతి, జానయ్య, మాశెట్టి శ్రీనివాసులు, గంట పవన్ ఆప్టమాలజిస్ట్, బాణాల వీరేంద్ర చారి, సందీప్, కార్తిక్, కళ్యాణ్, వేణు,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో రేస్ ఐఐటీ అకాడమీ విజయభేరి

- బాణాల వెంకటరెడ్డి ఆశయ సాధనకు గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య
- రేస్ ఐఐటీ అకాడమీ చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి



నవతెలంగాణ-కోదాడటౌన్

దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకై నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కోదాడ రేస్ ఐఐటీ అకాడమీ చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో అత్యధిక పర్సంటేజ్ సాధించిన విద్యార్థులు ఎస్.దీక్షిత 98.79, పి సూర్య ప్రకాష్ 98.43, ఎస్.డి హుజాఫా 98.34, పి రోహిత్ రెడ్డి 98.02, సిహెచ్ కేఎస్ స్వరూప్ రెడ్డి 96.14, కే.మణికంఠ 96.12, పి.వంశీ 96.11 పర్సంటేజ్ సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపకులతో కలిసి అభినందించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్వర్గీయ బాణాల వెంకట్ రెడ్డి ఆశయాల సాధన మేరకు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉండాలని గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో కోదాడలోనే రేస్ కళాశాల స్థాపించి కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. పక్కా ప్రణాళిక అంకితభావంతో తమ కళాశాల అధ్యాపకులు పనిచేయడం వల్ల ఈ విజయం సాధ్యమైందన్నారు. గతంలో కూడా అనేక ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ రేస్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారావు, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

బినామీల వసుళ్లకు అడ్డుకట్ట వేస్తాం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్నేని వెంకటరత్నంబాబు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో గల ఆంజనేయ స్వామి ఆలయం పాలకవర్గం చైర్మన్గా అనధికార వ్యక్తులు ఆజమాయిషి చలాయిస్తున్నారని గుడిపై వాళ్లకి ఎటువంటి అధికారం లేదని ఎమ్మెల్యే పద్మావతి ఖరారు చేసిన వ్యక్తులు చైర్మెన్గా పాలకవర్గంగా కొనసాగుతారని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గుడి అభివృద్ధి పేరుతో గతంలో ఉన్నవారు చందాలు వసూలు చేస్తున్నారని అటువంటి వారికి ప్రజలు సహకరించవద్దని అధికారికంగా నియామకం కాబడిన పాలకవర్గానికి ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలని వారు తెలిపారు. గుడి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్నం అక్షర అభ్యాసం

నవతెలంగాణ-నూతనకల్



మండల కేంద్రంలోని అంగన్వాడ 2,3,4 కేంద్రాలలో అన్న ప్రసన్నం అక్షరాభ్యాసం ఘనంగా బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మధులత చిన్నారులకు అన్న ప్రాసన చేసి వారి చేత అక్షర అభ్యాసం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడి కేంద్రాలలో బోధించబడుతుందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ మాజీ కార్యదర్శి లయన్ కృష్ణమాచారి 75వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని మల్లేశ్వరి థియేటర్ పక్కన ఆదర్శనగర్ నాలుగవ వార్డు నందు ఇల్లు లేక డేరా వేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదరాలు సుజాతకు 25 కేజీల రైస్ బ్యాగ్ అందివ్వడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య మాట్లాడుతూ డేరా వేసుకుని జీవనం సాగిస్తున్న సుజాతకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి వారికి పరిసర ప్రాంతంలోని ప్రజలు ఎవరైనా సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశ్, కార్యదర్శి గణేష్, ట్రెజరర్ డాక్టర్ రమేష్, మరియు డాక్టర్ సుందర్, డాక్టర్ గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సాయం

నవతెలంగాణ-మునగాల

ఇటీవల మండల పరధిలోని వెంకట్రామపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఇల్లు కాలిపోయింది. దీంతో బుధవారం శ్రీరామ యువత ఆధ్వర్యంలో బాధితుడు చింత సైదులు కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గుడిసెకాలిపోయిన దళిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ యూత్ సభ్యులు పోతుగంటి వెంకటేశ్వ ర్లు,గోవర్ధన్, నాగేశ్వరరావు, అందే సాంబయ్య, బిట్టు వెంకటేశ్వర్లు, సురేష్, వెంకయ్య పాల్గొన్నారు.

అలాగే.. మండల కేంద్రానికి చెందిన అమరోజు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబానికి బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతకాయల నాగరాజు 25 కేజీల బియ్యం, నిత్యవసరాలు అందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్, తంగెళ్ల బుచ్చిబాబు, వల్లోజు జానకి రాములు, సుంకరి సతీష్, సోమయ్య పాల్గొన్నారు.

బ్యాంకు సిబ్బంది సకాలంలో రాక ఇబ్బందులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని యూనియన్ బ్యాంకు సిబ్బంది సకాలంలో రాకపోవడంతో బ్యాంకు సమయానికి బ్యాంకుకు వివిధ పనుల మీద వచ్చిన ఖాతాదారులు బుధవారం తీవ్ర ఇబ్బంది పడ్డారు. 11 గంటల సమయం అయినప్పటికీ ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వటంతో బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులు అసౌకర్యానికి గురయ్యారని బ్యాంకు ఖాతాదారుడు టి వెంకటేశ్వర్లు తెలియజేశారు. బ్యాంకులో నగదు జమ చేయడానికి మరియు నగదు విత్ డ్రా చేయటానికి మరియు వివిధ వ్యాపార లావా దేవీలు నిర్వహించడానికి వచ్చిన ఖాతాదారులు మరియు ఇటీవల ప్రభుత్వం రైతుబంధు నగదు జమ చేస్తుండటంతో తమ ఖాతాలోజమ అయినవా లేవా చూసుకోవటానికి ఖాతాలోజమైన డబ్బులను విత్ డ్రా చేయటానికి రైతులు పెద్ద ఎత్తున బ్యాంకుకు చేరుకున్నారు సకాలంలో సిబ్బంది రాకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా బ్యాంకు ఉన్నతాధికారులు చూడాలని ఖాతాదారులు కోరారు.

మీసేవ కేంద్రాల తనిఖీ

- అధిక రుసుం వసూలు చేస్తే చర్యలు -ఎండి గఫర్

నవతెలంగాణ-అర్వపల్లి



అర్వపల్లి, నాగారం మండలంలోని మీసేవ కేంద్రాలను బుధవారం జిల్లా అధికారి గఫర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులో భాగంగా తనిఖీని నిర్వహిస్తున్నామన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులో భాగంగా ప్రజా పాలన గ్రామ సభలు రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను కుటుంబ సభ్యుల చేరికలను దరఖాస్తులను స్వీకరించిందని ఇంకా తమ పేర్లను నమోదు చేసుకొని వారు, ప్రస్తుతం రేషన్ కార్డు లేని వారు తమ కుటుంబీకుల పేర్లను నమోదు చేసుకోవడం వంటి మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ దరఖాస్తు చేసుకునేవారు ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తు చేసుకోనివారు మాత్రమే చేసుకోవాలన్నారు. సూచనలను సలహాలు అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరను మాత్రమే దరఖాస్తుదారుల నుండి మీసేవ వారు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా మీసేవ కేంద్రంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలిగే విధంగా ఉండకూడదని అన్నారు. ఏ విధమైన కంప్లైంట్ వచ్చిన చర్యలు తీసుకుంటామని సూచించారు. మీసేవ ఓనర్స్ సత్యనారాయణ, మల్లికార్జున్, సైదులు, వెంకన్న, సాయి, జ్యోతిఉన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పనిచేస్తాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చిలుకూరు



రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌తోనే పని చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవనంలో జరిగిన సీపీఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు ఎలా ఉన్నప్పటికీ మండల స్థాయి జెడ్పీటీసీ స్థానాన్ని సీపీఐకి కేటాయించాలని లేదా ఎంపీపీ స్థానమైన కేటాయించాలన్నారు. ఎంపీటీసీ ఎన్నికలలో చిలుకూరు మండల కేంద్రంలో రెండు ఎంపీటీసీ స్థానాలు జర్రిపోతుల గూడెం బేతవోలు నారాయణపురం గ్రామాలలో ఒక్కో ఎంపిటిసి స్థానాన్ని కలిపి మొత్తం 5 ఎంపీటీ స్థానాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ఎస్ కే సాహెబ్ అలీ, కట్టేకోల నాగేశ్వరరావు, చిలువేరు ఆంజనేయులు కొడారు. శ్రీనివాసరావు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, చిలుకూరు మాజీ సర్పంచ్ సుల్తాన్ వెంకటేశ్వర్లు, మాధవరావు లక్ష్మయ్య, దొడ్డ నాగేశ్వరరావు, పిలుట్ల కనకయ్య పాల్గొన్నారు.

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో గెలిపించండి



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు ఆర్యవైశ్యులు ఓట్లు వేసి గెలిపించాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మెన్, శ్రీశైలం మల్లికార్జున సత్రం సంఘం అధ్యక్షులు మిడిదొడ్డి శ్యామ్ సుందర్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్స్ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఆర్యవైశ్య మహాసభకు ఎందరో మహానుభావులు సేవలందించారని తెలిపారు. అలాంటి మహాసభకు వచ్చే అధ్యక్షుడు ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నందున గెలిపించినట్లయితే ఆర్యవైశ్యుల జాతి ఉన్నతికి ఆర్యవైశ్యుల ఐక్యతకు తోడ్పడుతానని తెలిపారు. 1999 నుండి ఆర్యవైశ్య సంఘంలో వివిధ పదవులు పొంది ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎంతో పాటుపడినానని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా గెలిపించినట్లయితే ఉప్పల్ బాగాయత్ లో మహాసభ కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో శాశ్వత భవన నిర్మాణము, హాస్పిటల్, వృద్ధాశ్రమం, గర్ల్స్, బాయ్స్ హాస్టల్ నిర్మాణాలు చేపడతానని వివరించారు. ఇంటా అనేక కార్యక్రమాలు చేపడ్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కౌన్సిల్ సభ్యులు మీలా మహదేవ్, ఇమ్మడి సోమ నరసయ్య, మొరిశెట్టి శ్రీనివాస్, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, బండారు రాజా, గోపారపు రాజు, కక్కిరేణి చంద్రశేఖర్, మంచాల రంగయ్య, మీలా వంశీ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికలే ముందు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలనే నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది దాటిందని అప్పటినుంచి గ్రామ పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. పాలకులు గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించకుండా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరిపేందుకు ప్రయత్నించడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు వచ్చే నిధుల విషయంలో రాష్ట్రాలపై వివక్ష చూపుతూ బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రం నిధులను కేటాయిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్రాలకు నిధులను కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తూ ఉండడంతో గ్రామాల్లో నల్లాలు బాగు చేసేవారు లేక, కనీసం మురుగు కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లి వారే లేరని, వీధి దీపాలు రిపేరు చేసే నాధుడే లేడని దీంతో గ్రామీణ వ్యవస్థ కుంటుపడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎలాంటి వివక్ష లేకుండా అన్ని రాష్ట్రాలకు వాటి జనాభాకు అనుగుణంగా నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా మొదట గ్రామపంచాయతీల కు ఎన్నికలు నిర్వహించాలని తద్వారా సర్పంచులుగా ఎన్నికైతే పల్లెల్లో పనులు జరుగుతాయని తెలిపారు. గ్రామాల్లో మాజీ సర్పంచ్లకు రావలసిన పెండింగ్ బిల్లును కూడా వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచనలను మార్చుకొని మొదట సర్పంచి ఎన్నికలు నిర్వహించి అనంతరం ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, మాజీ సర్పంచ్ దోసపాటి బిక్షం, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బొల్లేపల్లి శ్రీనివాస్, భూతం నాగరాజు, సోమయ్య, యల్లావుల నారాయణ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో దాడులు సరియైన విధానం కాదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత దాడులు సరైనటువంటి విధానం కాదని బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు అన్నారు. ఇటీవల దాడికి గురైన పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంజి చంద్రమౌళి కుమారుడు గంజి శివను ఎన్జీవోస్ కాలనీలో ఆయన నివాసంలో బీసీ సంఘం నాయకులు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యలు ఉన్నట్లయితే కూర్చొని పరిష్కరించుకోవాలి తప్ప వ్యక్తిగత దాడులకు దిగటం దుర్మార్గమన్నారు. బీసీలపై దాడులు జరిగితే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు గడ్డం అంజి, ఉపాధ్యక్షుడు నరసింహారావు, కూరపాటి వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వర్, దీకొండ వెంకటేశ్వర్లు, రవికుమార్, ముసిని రామయ్య, సాంబయ్య, శెట్టి శ్రీనివాస్, ఉదారి బద్రి, కోటేష పాల్గొన్నారు.

ఘనంగా చక్ర తీర్థ స్నానం



- ముగిసిన పాతగుట్ట బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయం పాతగుట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం చక్రతీర్థ స్నానాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో నిత్యఆరాధనల అనంతరం చతుర్వేద పారాయణాలు నిత్య హవనాలు మూలమంత్రమూర్తి మంత్ర జపాలు నిర్వహించారు. చక్ర తీర్థ స్నానంమహోత్సవాన్ని అవబృత మహోత్సవం అని అర్చకులు తెలిపారు. సాయంత్రం దేవతోద్వాసన పుష్పయాగం నిర్వహించి డోలారోహణంతో బ్రహ్మోత్సవాలకు పరిసమాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఈవో భాస్కరరావు అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ కాలనీకి తాగునీటి సదుపాయం కల్పించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో ఉన్న కేసీఆర్ కాలనీకి తాగునీటి, మౌలిక సదుపాయాలు కల్పించాలని చౌటుప్పల్ తహసిల్దార్ శివకోటి హరికృష్ణ మున్సిపాలిటీ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డిలకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. 25 ఏండ్లుగా అప్పటి ప్రభుత్వం నిరుపేదలకు ప్లాట్లు ఇచ్చింది. ఈ మధ్యకాలంలో ప్లాట్ల వాసులు ఇండ్ల నిర్మాణం చేసుకున్నారు. కెసిఆర్ కాలనీకి బృందావనం కాలనీగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ నిర్మాణం సిసి రోడ్లు త్రాగునీటి సదుపాయం కల్పించాలని గతం నుంచి ఎన్నోసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోలేదని కాలనీవాసులు వాపోయారు. ఇప్పుడైనా మున్సిపల్ కమిషనర్ మండల తాసిల్దార్ చొరవ తీసుకొని కాలనీకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. త్వరలోనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా కలుస్తామని చెప్పారు.

కనీస వసతుల్లేని అంగడి !

- టాయిలెట్స్ లేక అంగడి వ్యాపారుల తీవ్ర అవస్థలు
- మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుందని నీరు తాగడం మానేస్తున్న వైనం
- కనీస అవసరాన్ని గుర్తించని అధికారులు

నవతెలంగాణ-రామన్నపేట

అనేక దశాబ్దాలుగా రామన్నపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ప్రతి సోమవారం సంత (అంగడి) జరుగుతుంది. పశువుల, కూరగాయల సంత ఉన్నప్పటికీ పశువుల సంఖ్య తగ్గిపోవడంతో కొద్ది సంవత్సరాల క్రితమే పశువుల అంగడిని మూసి వేశారు. కూరగాయల సంత ప్రతివారం కొనసాగుతోంది. కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువుల అమ్ముకోవడానికి దూర ప్రాంతాలకు చెందిన అనేక మంది వ్యాపారులు, ముఖ్యంగా మహిళ వ్యాపారులు అధికంగా వస్తూ ఉంటారు. చిన్న చిన్న దుకాణాలను ఏర్పాటు చేసుకొని విక్రయాలు సాగిస్తున్నారు. 11 గంటల నుండి 1:00 లోపు లోని సంత ప్రాంతానికి వ్యాపారులు చేరుకుని చిన్న చిన్న దుకాణాలను ఏర్పాటు చేసుకుంటారు. రాత్రి సుమారు పది గంటల వరకు సంతా కొనసాగుతుంది. రామన్నపేట పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వారానికి ఒకసారి జరిగే సంతకొచ్చి కూరగాయలను, పండ్లను కొనుగోలు చేసుకుని తీసుకెళ్తూ ఉంటారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ సంతలో మల్ల, మూత్ర విసర్జనకు టాయిలెట్స్ లేకపోవడంతో సంతకొచ్చిన వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళా వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టాయిలెట్స్ పోవడానికి అక్కడ చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం కూడా లేకపోవడంతో వారి బాధ వర్ణాతీతమే అని చెప్పవచ్చు. అధికారులు సంత వ్యాపారుల బాధను గుర్తించి మరుగుదొడ్లను నిర్మించే దిశగా కృషి చేయకపోవడం బాధాకరం. ఇప్పటికైనా పాలకులు, అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మించాలని అంగడి వ్యాపారులు కోరుతున్నారు.



గతంలో ప్రయత్నించి విఫలమయ్యారు

రామన్నపేట మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరుగుతున్న సంత వ్యాపారుల కోసం దశాబ్ద కాలం క్రితం అధికారులు 1.25 లక్షల రూపాయల నిధులతో పాత బస్టాండ్ లోని పాత హాస్పిటల్ ప్రహరీ గోడకు అనుకొని మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. మురుగు నీరు పోయే వ్యవస్థ లేకపోవడంతో నిర్మాణం సగంలోనే ఆగిపోయి శిథిలావస్థకు చేరింది. నిధులు వృధా అయ్యే తప్ప ఏం ప్రయోజనం లేకుండా పోయింది. ఐదు సంవత్సరాల క్రితం శిథిలమైపోయిన పాత హాస్పిటల్ తో పాటు శిథిలావస్థకు చేరుకున్న మరుగుదొడ్లను కూడా కూల్చివేశారు.

నీరు తాగడం తగ్గిస్తున్నాం.. అంగట్లోని మహిళా వ్యాపారులు

అంగట్లో మలమూత్ర విసర్జనకు మరుగుదొడ్లు లేకపోవడంతో నీరు బాగా తాగితే మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుందని దాహం వేసిన మంచినీరు తాగలేకపోతున్నామని, గొంతును మాత్రమే తడుపుకుంటున్నామని అంగట్లోని పలువురు మహిళా వ్యాపారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నీరు సమృద్ధిగా తాగకపోవడం వల్ల కిడ్నీ, మూత్ర సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మహిళా వ్యాపారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంత పెద్ద ఊరు ఒక చిన్న మరుగుదొడ్లు కట్టలేరా అని మహిళ వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు.

మరుగుదొడ్లను అత్యవసరంగా నిర్మించాలి: సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్



ప్రతి సోమవారం పాత బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న సంతకు అర కిలోమీటర్ దూరంలో ఎక్కడ మరుగుదొడ్లు లేవు. మరుగుదొడ్లను అత్యవసరంగా గుర్తించి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మించాలి. దేశం, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతున్న ప్రజల అవసరానికి తగ్గట్టు కనీసమైన అత్యవసర అవసరాల మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడం అత్యంత శోచనీయం. మల మూత్ర విసర్జనకు పోకుండా ఆపుకుంటే ఎన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయో వైద్యులు మొత్తుకుంటున్న స్థానిక అధికారులు గుర్తురుగకపోవడం బాధాకరం. వెంటనే అధికారులు స్పందించి, యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్లను నిర్మించాలి. తాగునీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయాలి. గతంలో పాత బస్టాండు ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు. నేడు అది పూర్తిగా తొలగించారు.

ప్రతి కార్యకర్తా కంకణబద్ధులై పని చేయాలి

- ఎమ్మెల్సీ అభ్యర్థి ఓ.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రతి కార్యకర్త కంకణం బద్దులై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ బోనగిరి అసెంబ్లీ ప్రభారి ఒట్టు పెళ్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలకు మార్గా నిదేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ డా.బూర నర్సయ్య గౌడ్, గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, సిఎస్ రెడ్డి ,పడమటి జగన్మోహన్ రెడ్డి, నల్ల నర్సింగ్ రావు, మాయ దశరథ, ఎలె చంద్రశేఖర్, డి ఎల్ ఎస్ గౌడ్, వైజయంతి, పట్నం కపిల్ , కృష్ణ, సుదర్శన్, సురేష్, ప్రభాకర్, శైలేష్, రాజు పాల్గొన్నారు.

విద్యుత్తు కార్మికుల క్షేమం కోసం కష్టపడుతున్న ఏకైక యూనియన్ 1104



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యుత్ కార్మికుల సంక్షేమం కోసం అహర్నిషలు కష్టపడుతున్న ఏకైక యూనియన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ అని ఆ యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లె రమేశ్, గంగుల సోమేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని విద్యుత్తు కార్యాలయం వద్ద సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ జెండావిష్కరించి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు శాఖలో 80శాతం కార్మికులతో అగ్రగామి యూనియన్‌గా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తిరుమలయ్య, సురేందర్‌రెడ్డి, అశోక్, నోముల యాదయ్య, సురేశ్, కృష్ణారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, సత్యనారాయణ, బిక్షం, సోమన్న, నాగరాజు, శ్రీశైలం, మహేశ్ పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



పల్లె పల్లెనా స్థానిక ఎన్నికల్లో ఎర్రజెండ్ ఎగరాలని, ఎన్నికలకు గ్రామ కార్యకర్తలు సిద్ధం కావాలి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ(ఎం) గ్రామ కార్యకర్తలు సిద్ధం కావాలని, త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చెయ్యాలన్నారు. మరింత గ్రామాలలో ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని నిర్దేశం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల పెట్టిన బడ్జెట్లో లో తెలంగాణ రాష్ట్రానికి ఏ మాత్రం నిధులు కేటాయించకుండా విస్మరించిందన్నారు. 8 మంది ఎంపీలు ఇద్దరూ మంత్రులు ఉన్న రాష్ట్రంలో మండలాలు పెండింగులో ఉన్నాయని, తెలంగాణ ప్రజలంతా బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్లకు అనుకూలమైన నిర్ణయాలను అర్థం చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఒకవైపు చెపుతూ అధికారం పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలను అందించే విధంగా ఇందరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తల పథకాలుగా మార్చకూడదన్నారు. అర్హులైన పేదలందరికీ వివిధ సంక్షేమ పథకాలను రాజకీయ జోక్యం లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, పోశయ్య వెంకటేష్, లక్ష్మి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఎమ్.డి.బాబా ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. బుధవారం పట్టణకేంద్రంలోని బంగారిగడ్డ రాయల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 30వేల రూపాయలను చికిత్స కోసం ఎమ్.డి.బాబాకు 20వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎమ్.డి.బాబాషరీఫ్, యూత్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా బాబాషరీఫ్ మాట్లాడుతూ పేద మైనార్టీ వర్గానికి చెందిన బాబా సైకిల్ పంక్చర్ షాప్ నడుపుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడని తెలిపారు. అతను అనారోగ్యం బారిన పడినట్టు తెలిపారు. చికిత్స చేయించుకునేందుకు ఇబ్బంది పడుతున్న బాబాను ఆదుకోవడానికి రాయల్ యూత్ అధ్యక్షులు ఎమ్.డి.యూసుఫ్, కమిటీ సభ్యులు 30వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చోటేబాయి, షాదీఖానా చైర్మన్ షేక్ కరీమ్, ఎమ్.డి.అబ్దుల్లా, ఎజాజ్ పాషా, ఇమ్రాన్, పర్వీన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఏఈగా సుదర్శన్

నవతెలంగాణ-మోటకొండూరు



మండల ట్రాన్స్‌కో ఏఈగా ఎన్.సుదర్శన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టౌన్ లైన్ మెన్ సత్తయ్య, కృష్ణా రెడ్డి, సత్తయ్య, బాల రాజు, ఏ ఎల్ ఎమ్ రమేష్ , శ్రీధర్, మహేష్, నరేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడిని తీర్చాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఏర్పడిన మంచినీటి ఎద్దడి సమస్యను తీర్చాలని కోరుతూ.. తహసీల్దార్ అంజిరెడ్డికి, బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు వడ్ల శోభన్ బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన బోరు మోటర్ పక్కన గల రైతు సర్వే నంబర్ 133 తన వ్యవసాయ భూమిలో బోరు వేయడం వలన గ్రామపంచాయతీ బోరు నీరు పూర్తిగా తగ్గినదని, గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడిందని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన కనకయ్య, చౌడబోయిన స్వామి, చంద్రమౌళి ,వాటర్ మెన్ సంజీవులు ,సత్యనారాయణ, గ్యార సూరి పాల్గొన్నారు.

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి



కష్టపడ్డ ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటామని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం తుర్కపల్లి మండలం కేంద్రంలో మండల నాయకులు, కార్యకర్తలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ, తాను అండగా ఉంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మండల, గ్రామస్థాయి నాయకులు సమ స్వయంతో ముందుకు సాగాలని సూచించారు.పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు ఇటీవల పలు పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తూ.. పాత, కొత్త అనే తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని దిశానిర్దే శం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు, వచ్చిన మార్పుల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతాల వారిగా లబ్దిదారులకు అందజేస్తోందని, రైతు భరోసా, రైతు భీమా,ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, 500కె గ్యాస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, తో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థుల ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలన్నారు. కార్యకర్తలు,నాయకులు ఐక్యమత్యంగా ఉంటే ప్రజాప్రతినిధులుగా అవుతారని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దానవత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,నరసింహులు ,మోహన్ బాబు నాయక్, శ్రీనివాస్ యాదవ్ ,భాస్కర్ రెడ్డి ,కోమటిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం



- ధనిక రాష్ట్రంలో.. అప్పుల భారం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

రాష్ట్రంలో హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులేస్తోందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంతమ్మ గూడెం, ధోతి గూడెం, భీమనపల్లి, కనుముక్కల గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో భాగంగా 2 లక్షల రుణమాఫీ కోసం రూ.22 వేల కోట్లు కేటాయించి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ధనిక రాష్ట్రం అప్పుల ఊబిలో మునిగిపోయిందన్నారు. ప్రస్తుత ఆదాయం వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకున్న వాటిలో ఎంపిక చేసిన వాటిని దశలవారీగా సొంతం స్థలము కలిగి ఉన్న ఇండ్లు లేని పేదవారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకంలో ప్రతి ఎకరాకి రైతు భరోసా వారం 15 రోజుల్లో రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేస్తామన్నారు హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు గ్రామాలలో త్రాగు సాగు నీరుకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు వేసవి దృష్టిలో ముందస్తుగా పరిస్థితులను అంచనా వేసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు గ్రామీణ ప్రాంతాలలో సమస్యల పరిష్కారానికి నీరు రోడ్లు మౌలిక వసతుల కల్పనకు బాధ్యతగా పనిచేసే ప్రజలకు కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశం సింగల్ విండో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి తడక వెంకటేశం అని రెడ్డి జగన్ రెడ్డి దోతి గూడెం మాజీ సర్పంచ్ బాలం మల్లేష్ యాదవ్ మరి నరసింహారెడ్డి కొట్టం కరుణాకర్ రెడ్డివెంకటేశం ఏర్పుల శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలుపాల్గొన్నారు

చందుపట్ల పాలకవర్గం పొడగించవద్దని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం పదవికాల గడువును పొడిగించవద్దని కోరుతూ బుధవారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఏవో జగన్మోహన్ ప్రసాద్, జిల్లా సహకార అధికారి శ్రీధర్ కు వేర్వేరుగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ చందుపట్ల సొసైటీలో రెండు కోట్ల వరకు అక్రమాలు జరిగినయని సొసైటీ చైర్మన్‌ని నాలుగు సార్లు సస్పెండ్ చేసినా.. హైకోర్టు తీర్పుతో మరల పోస్టులో కొనసాగుతూ అనేక తప్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఈనెల 15న ఈ యొక్క పాలకమండలి కార్యవర్గం యొక్క పదవి కాలం ముగిస్తుంది వీరికి మరల అవకాశం కల్పించొద్దని, సమయం ఇవ్వొద్దని తమ యొక్క డిమాండ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బి సురేష్ గౌడ్, కాలభైరవ, దంతురి భాస్కర్, కరుణాకర్, అశోక్, శ్రీనివాస్ గుప్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చల్లారని అసమ్మతి



నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలో కాంగ్రెస్ అసమ్మతి సెగలు రోజు రోజుకూ వర్గపోరు రాజుకుంటోంది. ఓ వైపు పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీలను నియమిస్తున్న తరుణంలో మరో వైపు పిర్యాదులు జోరందుకున్నాయి. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అనంతుల నవీన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రీనివాస్ బుధవారం తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై పిర్యాదు చేసి వారి గోడును వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లేనప్పటి నుండి పార్టీ కోసం పని చేసి జెండా మోషామని కార్యకర్తల అభిప్రాయాలు స్వీకరించకుండానే పాత కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీలు నియమిస్తున్నారని కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా మా పదవులు రెండు సంవత్సరాలు ముగియకుండానే ఆదేశాలు ఇచ్చారని పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశామని బీర్ల ఐలయ్య వ్యవహార శైలి పార్టీకీ నష్టం వాటిల్లుతుందని తద్వారా పార్టీని కాపాడాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నామని వినతిలో పేర్కొన్నారు.

వీరమల్ల రామ్‌నర్సింహ గౌడ్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-రామన్నపేట




మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, తెలంగాణ హైకోర్టు న్యాయవాది వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. వీరమల్ల రామ్ నరసింహ ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి పర్యవేక్షణలో న్యాయశాస్త్ర విభాగంలో భారతదేశంలోని చిన్నపిల్లలపై నేరాలు-నివారణ అనే అంశంపైన ఆరు సంవత్సరాల పాటు చేసిన పరిశోధన గ్రంథాన్ని సమర్పించడంతో ఆయనకు యూనివర్సిటీ ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ (పిహెచ్‌డి) పురస్కారాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్‌గా, కొన్ని సంవత్సరాలనుండి రాజకీయ-సామాజిక కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రామ్ నరసింహ మర్యాదపూర్వకంగా కలుసుకొని డాక్టరేట్ సాధించిన విషయాన్ని తెలియజేసి అతని చేతుల మీదుగా పట్టాను తీసుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ రామ్ నర్సింహను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపినట్లు రామ్ నరసింహ తెలిపారు. గ్రామంలోని ఆయన స్నేహితులు, బంధువులు డాక్టరేట్ సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

నోరు లేని మూగ జీవాలపై కోపమేలా ?

- ఎండలు మండి గొంతు తడి ఆరి
- నీటి కోసం మూగ జీవాల వెంపర్లాట
- ఎండలు ముదరక ముందే అడుగంటుతున్న భూగర్భ జలాలు
- నీటి తొట్టెలు నిర్మించకపోవడంతో.. తప్పని తిప్పలు

నవతెలంగాణ-మోటకొండూరు

నీరే జీవ కోటికి ప్రాణాధారం ! నీరు లేనిది మూగ జీవాలే కాదు మనుషులకూ నీరు అవసరం. మానవులకు నీరు కావాలంటే ఎక్కడికైనా వెళ్ళి త్రాగవచ్చు ! మరి మూగ జీవాల సంగతేంటి ? వాటికి దాహార్తిని తేర్చుకోవాలంటే వాటికి మాటలు రావు. పశువులు, గొర్రెలు, మేకలు, వన్య ప్రాణులు జంతువులు ఏవైనా సరే నీరు కావాల్సిందే, పక్షులకు సైతం నీరు లేక విల విల లాడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమో అలసత్వమో నిధుల లేమితో కొన్ని చోట్ల నీరు దొరక్క ప్రాణాలు విడుస్తున్న జంతువులను చూసిన ఘటనలు అనేకం ఉన్నాయి. గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా కొన్ని గ్రామాల్లో నీటి తొట్టెలు ఏర్పాటు చేసినా ప్రస్తుతం అవి వాడుకలో లేవు. ఇక



2019లో కొత్త మండలం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నీటి తొట్టెలు ఎక్కడా నిర్మించిన దాఖలాలు లేవు.

గ్రామాలకు దూరంగా నివసించే ప్రజల దుస్థితి అగమ్యగోచరం.. !

వేసవి కాలం వచ్చిందంటే గుండెనిబ్బరం చేసుకోవాల్సిందే, ఎందుకంటే మండలంలోని కొన్ని గ్రామాలు పంచాయతీలే కాకుండా వాటి పరిదిలో చిన్న చిన్న గ్రామాలు ఉన్నాయి. వారు పశువులు, గొర్రెలు మేకలను పెంచుతూ జీవనం గడిపేస్తుంటారు. వారు అక్కడక్కడ చెరువు కుంటల్లో నీరు ఉండడంతో మూగ జీవాలను మేపి వాటి దాహార్తిని తీర్చే విధంగా అడవుల బాట పట్టి సాయంకాలం ఇంటికి చేరుకునే వారు ప్రస్తుతం వారి పరిస్థితి ఘోరంగా తయారైంది. పిట్టల గూడెం, గడ్డ గొల్లబావి, గంగబావి, పెద్దబావి, అబిద్‌నగర్, సికిందర్ నగర్, దుర్శగానిపల్లి, ఆరెగూడెం, గిరిబోయిన గూడెం వంటి గ్రామాల్లో కుంట ల్లో నీరు లేక చెరువులు సైతం అడుగంటి పోయాయి. ఇటీవల ఈ ప్రాంత ఎమ్మెల్యే చొరవ తో చెరువు లోకి నీరు నింపినా అవి చుట్టుపక్కల బావుల వరకే పరిమితమయ్యాయి. వాటి ఎలిమె ఎంత దూరం సాగలేదు! అక్కడక్కడ ఉన్నటువంటి బోరు బావి నీటితో పశువుల దాహార్తి తీరేది. కానీ ఎండలు ముదరక ముందే బోర్లు తక్కువ గా పోయడమే గాకుండా కొన్ని బోర్లు మొత్తమే పోయడం లేదు తద్వారా మూగ జీవాల పరిస్థితి యనీయంగా మారిపోయింది వర్షాలు సమృద్ధిగా కురవక భూ గర్భ జలాలు అడుగంటిపోయి నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయి నీటి కోసం అల్లాడుతున్న మూగ జీవాలకు నీటి ఎద్దడి నివారణ కు ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం దృష్టి సారించి నీటి తొట్టెలు నిర్మించాలని గత ప్రభుత్వంలో నిర్మించిన నీటి తొట్టెలకు మరమ్మత్తులు చేపట్టాలని పలువురు గొర్ల కాపర్లు కోరుతున్నారు

జీవాలకు నీటికొరత ఉంది: పుల్లె మల్లేష్ (ఆరెగూడెం గ్రామవాసి)

మా తాతల కాలం నుండి వారసత్వంగా గొర్రెలను మేపే వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నాం. కానీ ఈ యేడు జీవాలకు నీటి కొరత వేసవి కాలం రాక ముందే వచ్చింది. జీవాలకు దాహార్తిని తీర్చాలంటే ఎటు 3 కిలో మీటర్లు వెళ్తే తప్ప దాహార్తి తీరదు. ప్రభుత్వం చొరవ తీసుకుని నీటి తొట్టెలు నిర్మించాలి

కొత్తగా తొట్టెలు నిర్మించడం లేదు: ఎంపీడీఓ ఇందిర

గతంలో నిర్మించిన నీటి తొట్టెలు మాత్రమే ఉన్నాయి. కొత్త నిర్మాణాలు ఏమీ చేపట్టడంలేదు. పాతవాటినే కొంత మంది వాడుతున్నారు. రిపేరుకు కూడా ప్రభుత్వం నుండి ఎటువంటి నిబంధనలు లేవు.

ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన ఒరిస్సా వైద్యబృందం

నవ తెలంగాణ-ఆలేరుటౌన్



జాతీయ ఆరోగ్య మిషన్ ఒడిశా, రాష్ట్ర సెంటర్ ఫర్ గుడ్ గవర్నమెంట్, తెలంగాణా ప్రోగ్రామ్ జానకిరామ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సునీల్ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని ఒరిస్సా వైద్యులు సందర్శించారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆయుష్, ఆరోగ్య మందిర్ కేంద్రాలను సందర్శించి, ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి ఒడిశా బృందం ఇక్కడి పనితీరును గమనించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ యామిని, డాక్టర్ విల్లియం కేరీ, ఎం ఎల్ హెచ్ పి మురళీ, మోహన్, నీలిమా, డిపిఓ నెహ్రూ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఫిబ్రవరి 13, 2025 | www.navatelangana.com

ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, జనగాం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని కొలనుపాక గ్రామంలో బుధవారం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కె వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ గంధమల అశోక్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, నాయకులు మొరిగాడి రమేష్, రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు రాబంధులు

- 11 సీజన్లలో రూ.238 కోట్లు ప్రభుత్వ ఖజానాకు గండి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో..40,471 ఎకరాలకు
- వెంచర్లు, వ్యాపార సంస్థలకు పంట పెట్టుబడి సహాయం
- వ్యవసాయేతర భూముల లెక్క తేల్చిన అధికారులు
- యాదాద్రిలో 20, 231 ఎకరాలు, నల్గొండలో 12,040 ఎకరాలు, సూర్యాపేటలో 8,600 ఎకరాలు

రైతులను రాజు చేయాలని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో పంట పెట్టుబడి సహాయంగా బృహత్తరమైన కార్యక్రమాన్ని కొనసాగించింది. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన లక్ష్యం గొప్పదైనప్పటికీ. కొంతమంది రాజకీయ నాయకులు అధికారుల నిర్లక్ష్యంతో వ్యవసాయతర భూములు సైతం లెక్కల్లో చూపించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసాను ఇస్తామని ప్రకటించి వ్యవసాయతర భూముల లెక్క తేల్చింది. అధికారులు చేసిన సర్వే, ప్రభుత్వానికి అందించిన నివేదికను పరిశీలిస్తే దిమ్మరబోయే నిజాలు బయటకు వచ్చాయి. రైతుబంధు కాదు రైతు రాబందులుగా అవతారం ఎత్తి అర్హత లేకపోయినప్పటికీ రికార్డుల్లో భూమి సాగులో ఉందని చూపించి కోట్ల రూపాయలు నొక్కేశారు. రైతుబంధు పథకం అమలు చేస్తున్న క్రమంలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు కట్టడి చేయాల్సిన ఉండగా అవేమీ పట్టించుకోకుండా గాలికి వదిలేసారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతు (రా) బంధులు అక్షరాల 242 కోట్లు 11 విడతల్లో వెంచర్లు, వ్యాపార సంస్థలకు పంట పెట్టుబడి సహాయం అందినట్లు అధికారులు లెక్కలు తేల్చారు.

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగు చేయని వ్యవసాయేతరభూములను పరిశీలిస్తే.వెంచర్లు, వ్యాపార సంస్థలకు పంట పెట్టుబడి సహాయంగా 40,471 ఎకరాలకు టోకరా పెట్టారు. యాదాద్రి జిల్లాలో సాగు చేయకున్నా రైతుబంధు తీసుకున్న భూములు ఎక్కువగా ఉండగా, ఆ తర్వాత స్థానంలో నల్గొండ, సూర్యాపేట ఉన్నాయి. సాగులో లేని భూముల లెక్క పై అధికారులక కసరత్తు. జరిగింది ఇలా 2018 ముందస్తు ఎన్నికల్లో అప్పటి బీఆర్ఎస్ సర్కారు.. ఎకరానికి పంట పెట్టుబడి కింద రూ. 4 వేల చొప్పున రైతుబంధు ఇస్తామని ప్రకటించింది. 2018 వానాకాలం సీజన్లో ఎకరానికి రూ.4 వేల చొప్పున వేసి, ఆ తర్వాత ఎకరానికి రూ.5 వేల చొప్పున



ఖాతాల్లో జమ చేసింది. ఈ విధంగా 2023 యాసంగి సీజన్ వరకు రైతుబంధు చెల్లించారు. 2023 చివరలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు భరోసా పథకాన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలకు చెందిన భూములకు కాకుండా సాగుకు యోగ్యమైన భూములకే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. 2023 యాసంగి సీజన్లో చెల్లించిన రైతుబంధు జాబితా ప్రకారం జనవరి 16 నుంచి అగ్రికల్చర్, రెవెన్యూ డిపార్ట్మెంట్లతోపాటు సర్వే యర్లు రంగంలోకి దిగారు. 20వరకు నిర్వహించిన సర్వేలో ఎప్పుడూ సాగుచేయని, సాగుకు ఉపయోగంలో లేని భూముల లెక్కలను తేల్చారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో..40,471 ఎకరాల కు. టోకరా..

సర్వేలో ఉమ్మడి జిల్లాలో మొత్తంగా 40,471 ఎకరాల్లోని వ్యాపార, వాణిజ్య సంస్థలు రైతుబంధు పొందాయని గుర్తించారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల పరిధిలోని మాంద్ర గ్రామంలో ఉన్న గుట్ట 206 ఎకరాల భూములను కొంతమంది పట్టా కలిగి ఉండి 11 దఫాలుగా రైతుబంధు పొందినట్లుగా అధికారులు తేల్చారు. అదే గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ 60 ఎకరాల్లోఏర్పాటు జరిగింది. ఆ సోలార్ ప్లాంట్ కు సైతం 11 సార్లు రైతుబంధు ఖాతాలో జమ చేశారు. నక్కలపల్లి గ్రామంలో ఇండ్ల నిర్మాణం జరిగిన రెండు ఎకరాల స్థలంలో కూడా రైతుబంధును ఖాతాలో జమ చేశారు.

యాదాద్రిజిల్లాలో క్రషర్లు, వెంచర్లు, రాళ్లగుట్టలు, నల్గొండలోఫ్యాక్టరీలు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్, సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్లలో రైస్ మిల్లులు, మఠంపల్లిలో సిమెంట్ ఫ్యాక్టరీ ఉన్నట్టుగా గుర్తించారు

వ్యవసాయేతర భూముల లెక్క ఇలా..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతుబంధు పొందినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయేతర భూముల లెక్క తేల్చింది . ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 40,471 ఎకరాలు ఉన్నట్టు గుర్తించారు. యాదాద్రిజిల్లాలో అత్యధికంగా 20,231 ఎకరాలు సాగుకు యోగ్యంకాని భూములు ఉండగా, ఆ తర్వాత నల్గొండలో 12,040, సూర్యాపేటలో 8,600 ఎకరాలు ఉన్నాయని అధికారులు గుర్తించారు.

11 సీజన్లలో రూ.238 కోట్లు ప్రభుత్వ ఖజానాకు గండి

రైతుబంధు స్కీమ్ ప్రారంభించిన 2018 నుంచి ఇప్పటివరకు వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు ఈ రైతుబంధు అందినట్టుగా తెలుస్తోంది. 2018 వానాకాలం సీజన్లో మొదటిసారి ఎకరానికి రూ.4 వేల చొప్పున చెల్లించారు. ఈ లెక్కన 40,471 ఎకరాలకు రూ.16,18,84,00 అందినట్టయింది. అదే ఏడాది యాసంగి నుంచి ఎకరానికి రూ. 5 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించారు. ఈ లెక్కన 2023 యాసంగి వరకు 10 సీజన్లలో రూ.222 కోట్లు అందాయి. మొత్తంగా రూ.238 కోట్లు ఈ సాగులో లేని భూములకు ఖాతాలో జమ చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారు.



రైతు ముఖంలో సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

రైతుల ముఖంలో సంతోషం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. తుర్కపల్లి మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా వచ్చే కాలువను ఆయన సందర్శించి తిమ్మాపురం, ప్యారవరం, సోలిపేట, చెరువులకు వచ్చే కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలువ ద్వారా బొమ్మలరామారం మండలంలోని తిమ్మాపురం నుండి మేడిపల్లి గ్రామల వరకు రైతులకు నీటి సమస్యలు తీరుతాయని ఆయన అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని అన్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ తమ సమస్య విని 24 గంటలు కూడా కాకముందే కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా మా చెరువులకు నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మాజీ జెడ్పిటిసి సభ్యులు బీర్ల రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మాందాల రామస్వామి, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, రాజమల్లారెడ్డి, ధీరావత్ స్వామి నాయక్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజలలో అవగాహన కల్పించేందుకుగాను ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాలలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కలెక్టరేట్‌లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు బాగుందని, ఇదేవిధంగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, ముఖ్యమైన పట్టణాలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను ఇలాంటి మోడల్ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు కూడా ఒకటి జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌చార్జిగా కృష్ణా నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌చార్జిగా మిర్యాలగూడ మండలానికి చెందిన బానావత్ కృష్ణానాయక్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఆ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా, రాజ్ కుమార్ జాదవ్ హైదరాబాద్‌లో నియామకం పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో లంబాడీల హక్కుల గురించి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని చెప్పారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

భూభారతి నూతన చట్టంపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల మండలంలోని నామాపురం గ్రామంలో బుధవారం లీప్స్, గ్రాస్ సుచింత సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా అమలు భూ భారతి చట్టం విత్తనచట్టాలు, వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూభారతి రూపశిల్పి ,వ్యవసాయ భూమిచట్టాల నిపుణులు భూమి సునీల్ మాట్లాడుతూ భూమి హక్కుల పైన వాటి అమలుపైన అనేక పోరాటాలు చేస్తూ వచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధరణి చట్టం ఏర్పడినది అన్నారు. ఈ చట్టం ద్వారా సంపన్నులకే అనేక లాభాలు జరిగాయన్నారు. పేదలు భూమిపై హక్కు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు భూమిపై హక్కు ఉండటానికి భూభారతి చట్టంలో అనేక మార్పులు చేర్పులు చేశామని చట్టం అమలుకు తాసిల్దార్ కు, ఆర్డీవోకు ప్రత్యేక అధికారాలను పొందుపరచడం జరిగిందన్నారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాలు వాటి అమలు వేగవంతం అవుతుందని తెలిపారు .జిల్లాలో లీప్స్, గ్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నామాపురం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. తిరందాస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు భూ హక్కుల పైన విత్తనాకుల పైన అనేక సమస్యల పైన ఆగాను లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వము భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. దీనిపై ప్రజలు అవగాహన కల్పించుకొని చట్టాలను అమలు చేసుకునే విధంగా చైతన్యం కావాలని కోరారు .కరుణాకర్ దేశాయ్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా గత ప్రభుత్వ పాలకులు హైదరాబాద్ చుట్టూ కొన్ని వేల ఎకరాలను దుర్మార్గంగా ఆక్రమించుకున్నారని చట్టంలో ఉన్న లొసుగుల ద్వారా వారికి ఎసులుబాటు కలిగిందని దీనిపైన సోషల్ మీడియాలో అనేక సందర్భాలుగా ప్రస్తావించామన్నారు. జీవన్ కుమార్ హైకోర్టు సీనియర్ న్యాయవాది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూచట్టాల పైన కోర్టులలో లక్షల కేసులు ములుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులతో మధ్యతరగతి భూమి కలిగిన వ్యవసాయదారులు ఎంతో నష్టపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్, కరుణాకర్ దేశాయ్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జీవన్ కుమార్, కంచుకట్ల సుభాష్ గ్రాస్ అధ్యక్షులు ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్, కంచుకట్ల సంపత్ మాజీ సర్పంచ్, మహేశ్వరం సతీష్, పగడాల లింగయ్య, గొట్టిముక్కుల ప్రకాష్ రామకృష్ణయ్య కంచుకట్ల యాదయ్య జాజుల యాదయ్య, ఈద ,శేఖర్ సురిగి వెంకటేష్, భీమనపల్లి రాములు మాజీ ఉపసర్పంచ్, దేవనపల్లి ధర్మయ్య నడ్డి లచ్చయ్య జనగాం యాదయ్య హైదరాబాద్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



సాగర్ సరిహద్దుల్లో ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని ఆంధ్ర ,తెలంగాణ సరిహద్దు వద్ద ప్రత్యేక చెక్ పోస్ట్ ను బుధవారం నుండి ఏర్పాటు చేశారు. బర్డ్ ఫ్లూ వ్యాధి వేగంగా వ్యాపిస్తున్న కారణంగా ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చే సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక పోస్టులను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా బుధవారం పశు సంవర్ధక శాఖ, అటవీ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తముగా ఈ ప్రత్యేక చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్నారు.. ఆంధ్ర రాష్ట్రం నుండి వచ్చే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేస్తూ అనుమతిస్తున్నారు. బాయిలర్ కోళ్లతో, గుడ్లతో ఆంధ్ర ప్రాంతం నుండి వస్తున్న వాహనాలను తనిఖీ చేసి తెలంగాణ రాష్ట్రంలోకి అనుమతి ఇవ్వకుండా వెనుకకు పంపిస్తున్నారు. ఈ చెక్ పోస్ట్ లో పశు సంవర్ధక శాఖ నుండి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కేశవ అజ్మీర, అటవీశాఖ అధికారులు రమేష్, రవీందర్, పోలీస్ శాఖ నుండి ఏఎస్ఐ గురునాథం తదితరులు ఉన్నారు.

చిలుకూరు బాలాజీ అర్చకునిపై దాడి బాధాకరం

నవతెలంగాణ-చింతలపాలెం

చిలుకూరు బాలాజీ అర్చకునిపై దాడి చేయడం చాలా బాధాకరమని రేబల్లె మాజీ సర్పంచ్, ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు, ఎర్రవరం బాలఉగ్ర లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రధానార్చకులు నరసింహా మూర్తి విలేకరులతో అన్నారు. ఈ దాడిని ఖండిస్తూ చట్టపరమైన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సాయిబాబా దేవాలయంలో ముగిసిన గోశాల పూజలు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని సాయిబాబా ఆలయం ప్రక్కన నూతనంగా నిర్మించిన గోశాల ప్రారంభ పూజలు బుధవారంతో ఘన ముగిశాయి . ఈ సందర్భంగా వేద పండితులు గూడూరు గోపికృష్ణ నిత్యార్చన, సంపుటిత శ్రీ సూక్త సహిత లక్ష్మీ , సుదర్శన, శాంతి, ప్రాయశ్చిత , జయాది హోమాలు నిర్వహించారు. వృషభ గోమాత కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి దంపతులు, వేద పండితులు బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి , మందిర చైర్మన్ కర్నాటి రవికుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్ , చలువాది రామారావు, గజ్జల మురళీకృష్ణ,తల్లాడ వెంకటేశ్వర్లు, కందిమల్ల శంకర్, మొరిశెట్టి శ్రీనివాస్, గుండా రమేష్, నరేందర్ రెడ్డి, తల్లాడ ప్రసన్న, దోసపాటి యోగి, రామ్, పవన్ కుమార్, పటేల్ నరసింహారెడ్డి, బొమ్మిడి శ్రీనివాస్, రాంబాబు, రేపు సూర్యనారాయణ,ఆలయ అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మలు పాల్గొన్నారు.



వీర్లపాటి కౌసల్య నేత్ర సేకరణ

నవతెలంగాణ-నకిరేకల్

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వీర్లపాటి కౌసల్య అకాల మరణం చెందగా వాసవి క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో వారి నేత్రాలను కుటుంబ సభ్యుల అంగీకారంతో, లయన్స్ క్లబ్ నల్గొండ చారిటబుల్ ట్రస్టు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా సేకరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి రవి, కార్యదర్శి వజ్రపు సంతోష్ కుమార్, కోశాధికారి మనోజ్ కుమార్, అవయవ దాన సంధానకర్త కోటగిరి శ్రీనివాసులు, జోన్ చైర్మన్ గుండా నరేందర్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ శివకోటి ఆంజనేయులు గుప్తా, చార్టర్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీనివాస్ , కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

అద్దె భవనంలోకి చండూరు ప్రభుత్వాస్పత్రి

నవతెలంగాణ - చండూరు



చండూరు ప్రభుత్వాస్పత్రి భవనం శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం ఆరు పడకలతో ఉంది. మంగళవారం ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆస్పత్రిని వారం, పది రోజుల్లో అద్దె భవనంలోకి మార్చాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బుధవారం తహసిల్దార్ దశరథ, వైద్యాధికారి మాస రాజు స్థానికంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు, భవనాలను పరిశీలించారు. కస్తాల రూట్‌లోని మరియానికేతన్ పాఠశాల భవనం అనుకూలంగా ఉందని గుర్తించారు. ఇందుకు పై అధికారుల నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఇది ఇలా ఉంటే చండూరు ప్రభుత్వాస్పత్రికి కొత్త భవన నిర్మాణానికి మంజూరు వచ్చిందని అధికారులు చెబుతున్నారు. కానీ ఇక్కడ ఆరు పడకలఆస్పత్రి కాకుండా 30 పడకలు లేదా 50 పడకల ఆస్పత్రి భవనం నిర్మించాలనే డిమాండ్ ప్రజల నుంచి బాగా వ్యక్తం అవుతుంది. ఈ దిశగా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం చండూరు ప్రభుత్వ ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేసే యోచనలో ఉన్నారు. దీంతో ఆస్పత్రి భవన నిర్మాణం అయ్యేందుకు కొంత సమయం పట్టేలా కనబడుతుంది. ఏదేమైనా చండూరు ఆస్పత్రి స్థాయిని పెంచాలని ప్రజలు కోరుతున్నారు. కనీసం 30 పడకల ఆసుపత్రిగా మారిస్తే వైద్యుల సంఖ్య పెరిగి మరింత వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. పోస్టుమార్టం కోసం నల్గొండ ప్రభుత్వాస్పత్రికి వరకు వెళ్లే ఇబ్బంది కూడా ఉండదు.

సంస్కృతీ ,సాంప్రదాయాలకు ఎడ్ల పందాలు ప్రతీక

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



సంస్కృతీ,సాంప్రదాయాలకు ఎడ్ల పందాలు ప్రతీక అని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా పెద్దవూర, తిరుమల గిరి సాగర్ మండలాల పరిధిలోని కుంకుడుచెట్టు తండా పంచాయతీ పరిధిలోని బోనూతల (కోనేటిపురం)లో శ్రీ తిరుమల నాథస్వామి జాతర సందర్భంగా బుధవారం తెలుగు రాష్ట్రలస్థాయి ఎడ్ల పందాలను హాలియా మార్కెట్ చైర్మెన్‌తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ పందాలలో కడప, కర్నూలు, గుంటూరు, ప్రకాశం, నల్గొండ,నంద్యాల జిల్లా లనుంచి ఆరు జతలు పోటీలలో పాల్గొన్నాయి.ఈసందర్భంగా మాట్లాడుతూ జాతర ల్లో ఎడ్ల పందాలు నిర్వహించటం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయం అని అన్నారు.ఈపోటీలలో ప్రథమ బహుమతి 80,000 లు దాత కీర్తి శేషులు పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం పెరుమాళ్ళ సైదులు రంగుండ్ల, ద్వితీయ బహుమతి 60,000 లు దాత రమావత్ అక్షిత్ తండ్రి దస్రు-జ్యోతి కుంకుడుచెట్టుతుండ, తృతీయ బహుమతి 40,000 లు దాత ధనావత్ బాలు నాయక్ మాలోతు హనుమ నాయక్ తిరుమలనాధ రియల్ ఎస్టేట్ మిర్యాలగూడ, నాలుగవ బహుమతి 30,000 లు దాత మంచర్ల లోకానాయక్ కుంకుడుచెట్టుతండ,ఐదవ బహుమతి 25,000 లు దాత రమావత్ రాజేష్ నాయక్ తండ్రి పాండ్య నాయక్ కుంకుడుచెట్టుతండ,ఆరవ వ బహుమతి 20,000 ల దాత బి.భాష బత్తాయి వ్యాపారం, కర్నూలు జిల్లా, వారు దాతలు ముందుకు వచ్చి బహుమతులు అంద జేయడం సంతోషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ బాగువాన్ నాయక్,దేవాలయ చైర్మన్ కల్లూరి వెంకటేశ్వరెడ్డి,వైస్ చైర్మన్ దండు బిక్షం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం నాయకులు పగడాల నాగరాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమావత్ చందునాయక్, ఉపసర్పంచ్ పాకాల ఎల్లయ్య, రమావత్ లచ్చిరాం నాయక్,కమిటి సభ్యులు రమావత్ హేమ్లా నాయక్ పాశం నాగార్జున్ రెడ్డి,తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పగడాల తిరుమల్ యాదవ్,మేగావత్ దశరథ్, రమావత్ శంకర్ నాయక్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఫిబ్రవరి 13, 2025 | www.navatelangana.com

లింగమంతుల స్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదవుల జాతర గొల్లగట్టుగా పేరు గాంచిన పెద్దగట్టు దేవస్థానం దురాజ్ పల్లి జాతర పోస్టర్‌ను బుధవారం యాదగిరిగుట్టలో లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మెన్ పోలబోయిన నరసింహ యాదవ్‌తో కలిసి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యం యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నర్సింహ యాదవ్ మాట్లాడుతూ 16 నుండి దురాజ్ పల్లి జాతర ప్రారంభం అవుతుంది అన్నారు. 16న గుడి చుట్టూ గంపల ప్రదక్షిణ, 17న చౌడమ్మ బోనాలు మొక్కుల సమర్పణ 18న చంద్రపట్నం ,19 నెలవారం 20 న జాతర ముగింపు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ ,యాదవ సంఘం నాయకులు ఆకుల శ్రీనివాస్ యాదవ్ చుక్కల ఉప్పలయ్య యాదవ్ , చిగుర్ల లింగం యాదవ్ , ముఖ్యర్ల స్వామి యాదవ్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల ప్లాటినం జూబ్లీ వేడుకలు



నవతెలంగాణ -చండూరు

స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు జరిగినాయి. జిల్లా నాయకత్వం పిలుపుమేరకు చండూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో చండూరు 1104 యూనియన్ మండల అధ్యక్షుడు యం.డి.షజ్జు పాష 1104 యూనియన్ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నల్లగొండ డివిజన్ కోశాధికారి యం.డి.షరీఫ్ పాష కార్మికుల ను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అని అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి విద్యుత్ సంస్థ లో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయించి కార్మిక సంక్షేమంకోసం నిరంతరం పాటుపడి ఎందరో కార్మికుల జీవితాలలో వెలుగు నింపిన యూనియన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లేషం,ముత్యంరెడ్డి,చంద్రమౌళి, వెంకన్నగోవర్ధన్, సురేష్ రెడ్డి,సైదులు,హరిలాల్,పరమేష్, పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై.. పరేషాన్



- నిరుత్సాహపడుతున్న ఆశావాహులు
- సర్వేలతో సాగుతున్న కాలం
- మొదట పరిషత్‌నా, పంచాయతీనా?
- రిజర్వేషన్లపై గందరగోళం
- సంక్షేమ పథకాల అప్లికేషన్ల పై హైరానా

నవతెలంగాణ-మర్రిగూడ

సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపుగా ఏడాదినరా కాలం అవుతుంది. మండలంలో మొత్తం 18 గ్రామపంచాయతీ లు, పది ఎంపిటిసి స్థానాలు,ఒక జెడ్పీటీసీ స్థానం,33021 మంది ఓటర్లు ఉన్నారు.ప్రస్తుతం మండలంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతుంది. ఒక గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ పాత్ర ఎంతో కీలకం.గ్రామ ప్రజల సమస్యలు తీర్చడం కోసం సర్పంచ్ ఒక సైనికుడిలా శ్రమిస్తూ ఉంటాడు.ప్రజల సైతం తమ సమస్యలను సర్పంచ్ వద్ద వెళ్లబుచ్చుకుంటారు. అలాంటిది గత ఏడాదిన్నర కాలం సర్పంచ్ లు లేక గ్రామపంచాయతీలు వెలవెలబోతున్నాయి.తమ సమస్యలు ఎవరితో చెప్పాలని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.గత రెండు మూడు వారాల క్రితం జరిగిన గ్రామసభలలో సైతం సర్పంచ్ లేక అంత గందరగోల వాతావరణం నెలకొన్నది.ఏదో వచ్చామా వెళ్ళామా అనే చందాగా ఉంది ప్రస్తుత స్పెషల్ ఆఫీసర్ల నడవడి.పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయం ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చనీయాశంగా మారింది. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను కూడా ప్రభుత్వం విడుదల చేసింది.మొదట పరిషత్ ఎన్నికల లేక సర్పంచ్ ఎన్నికల అనే అప్డేట్ కోసం జనం నిత్యం దినపత్రికల వైపు,టీవీల వైపు చూస్తున్నారు.

మనీతోనే పని...

మనీ తోనే పని అనే చందాగా మారింది ప్రస్తుతం గ్రామాలలో పరిస్థితి.నీతి న్యాయం అనే పదాలే కనుమరుగైనవి ఎవరు డబ్బులు ఇస్తే వాడికి ఓటేద్దామనే మాదిరిగా గ్రామాల పరిస్థితి తయారయింది. ఓటర్ల నాడిని పసిగడుతున్న ఆశావాహులు సైతం గ్రామాలలో చిన్నాచితక కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ, పోటా పోటీగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా యువతను గ్రిప్ లో పెట్టుకుని వారికి నిత్యం మంచి చెడ్డలు చేస్తూ ఎన్నికల్లో ఓటు బ్యాంకింగ్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు.

అధికార పార్టీలో సైతం పెరిగిన పోటీ

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో సైతం స్థానికంగా విపరీతమైన పోటీ ఉన్నది.గత కొన్ని సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వారు కొందరు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుండి పార్టీలో చేరిన వారు మరికొందరు ఉన్నారు.ఎవరికి క్యాడర్ వాలే మైంటైన్ చేస్తూ,ఫ్లెక్సీలలో తమ అభిమాన నాయకుల ఫోటోలు పెట్టుకుని,పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.పార్టీ కార్యకర్తలు సైతం ఎవరు పిలిస్తే అటువైపు వెళుతూ తమ కాలాన్ని వెల్లవుచ్చుకుంటున్నారు.రిజర్వేషన్ల సంగతి దేవుడెరుగు పార్టీ ఆశావాహుల్లో ఎవరికి బీఫామ్ వస్తుందోననేది చర్చనీయాశంగా మారింది.

రిజర్వేషన్లపై అంత గందరగోళం

రిజర్వేషన్లపై ప్రస్తుతం అంత గందరగోళ వాతావరణం నెలకొన్నది.పాత రిజర్వేషన్ కొనసాగిస్తారా లేక కొత్త రిజర్వేషన్లు అమలు చేస్తారనేది అర్థం గాని పరిస్థితి ఉన్నది.ప్రభుత్వం కూడా రిజర్వేషన్ల కేటాయింపు పై పలు సర్వేలను నిర్వహించింది.ఎస్సీ వర్గీకరణ పై మాదిగలు ప్రభుత్వానికి సానుకూలంగా ఉన్న మాలలు అసంతృప్తిగా ఉన్నారు.అంతేకాకుండా బీసీ రిజర్వేషన్లపై కూడా బీసీలు ప్రభుత్వంపై కొంత అసంపూర్తిగానే ఉన్నారు.ఈ నేపథ్య దృష్ట్యా పాత రిజర్వేషన్ను కొనసాగిస్తారా లేక కొత్త రిజర్వేషన్లు అమలు చేస్తారా ఒకవేళ రిజర్వేషన్ డిక్లేర్ చేసినా కూడా మొదట ఎంపిటిసి ఎన్నికల లేక సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారనేది అనే విషయం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

ఎడ్యుకేషన్ పై ఎఫెక్ట్ పడేనా

మార్చి మాసం మొదలైంది అంటే విద్యార్థులకు పరీక్షల సమరం ప్రారంభమవుతుంది.ఫిబ్రవరి మొదటి నుండి విద్యార్థులు చదువుపై సీరియస్ గా కాన్సన్ట్రేషన్ చేయవలసి ఉంటుంది.ఒకవేళ ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలయితే గ్రామాలలో ఎన్నిక సందడే ఉంటుంది.ఈ ప్రభావం విద్యార్థులపై తప్పనిసరిగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

అప్లికేషన్ లు అమలు అవుతాయా...ఆగుతాయా

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు నుండి అప్లికేషన్లు స్వీకరించారు.ఇటీవల పలు గ్రామాలలో గ్రామసభల ద్వారా లబ్ధిదారుల జాబితాను అధికారులు విడుదల చేశారు.కాగా జాబితాలో ఎక్కువ శాతం అనర్హులే ఉన్నారని పలు గ్రామాలలో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంపై సంక్షేమ పథకాల అమలుకై అధికారులు మరల లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ప్రస్తుతం మండల అధికార యంత్రాంగం ఎన్నికల అప్డేట్ ను వీక్షిస్తూనే దరఖాస్తులను డేటా ఎంట్రీ చేసే ప్రాసెస్లో ఉన్నది.ఒకవేళ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే అప్లికేషన్లు పరిస్థితి ఏంటి అని అమలులో జాప్యం జరుగుతుందని ఈ ప్రభావం ఎన్నికలపై పడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వ నిర్ణయం ఏంటనేది కాస్త వేచి చూడాల్సిందే.

చలి తీవ్రత వల్ల తెగుళ్ల వస్తాయి

- సుబ్బారెడ్డిగూడెంలో పొలాలను పరిశీలిస్తున్న ఏవో సైదానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రస్తుతం రాత్రి వేళల్లో చలి తీవ్రత అధింగా ఉండడం వల్ల వరి పంటలో తెగుళ్ల వస్తాయని ఏవో ధీరావత్‌సైదానాయక్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పొలాలను ఆయన సందర్శించి పరిశీలించి మాట్లాడారు. చలితీవ్రత వల్ల మెడవిరుపు తెగులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని, యూరియా మోతాదును తగ్గించి నివారణ చర్యల కింద ట్రైసైక్లోజోలు 0.6గ్రాములు, అజోస్టోబిన్, మ్యాంగోజప్ మందులను 2.5గ్రాములు పిచికారి చేసుకోవాలన్నారు. కాండంలో పురుగు అధికంగా ఉండడాన్ని గమనించి ఈ పురుగు నివారణకు కార్తప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్‌పీ 1.5గ్రాములు, ఇన్పిపియో 0.6మిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ లక్షణాలు అధిక యూరియా వాడడం వల్ల కూడా వస్తుందని రైతులకు సూచించారు. పొలాలు ఈత సమయంలో అధిక యూరియా వాడకూడదన్నారు. కార్యక్రమంలో రైతులు రంగారెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఈరటి సత్తయ్య అనారోగ్యంతో మరణించగా బుధవారం ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత-నరసింహ గౌడ్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ ,దేశబోయిన బిక్షమయ్య ,చీమల వీరేశం, మారగోని యాదయ్య, ఆరూరి నరసింహ, బైకానీ నాగరాజు, ఏనుగు సుధాకర్ రెడ్డి ,సుర్కంటి నర్సిరెడ్డి, అంతటి శోభ వెంకటేష్, కాటం సత్తయ్య ,చింతకింది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతాం



నవతెలంగాణ-నిడమనూరు

విద్యారంగ సమస్యలను పరిష్కరించేవరకు పోరాడుతామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కోటేశ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేశ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల మహాసభ బుధవారం మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గోంగూడ అక్కడే ఉన్నాయని, స్కాలర్‌షిప్, ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదన్నారు. మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలకి సొంత భవనం లేక విద్యార్థులు అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 19 ,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్ష ,కార్యదర్శులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా రాకేష్ కార్యదర్శిగా పవన్ ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా దత్తు,తేజ,దివ్య,కీర్తన కార్యదర్శులుగా నవీన్, వర్షిత్,అంజి,శివ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ , ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

దేశ, రాష్ట్ర సంపదలో దళితులకు సమాన వాటా ఇవ్వాలి

నవతెలంగాణ-నకిరేకల్

దేశ రాష్ట్ర సంపదలో దళితులకు సమాన వాటా ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటిపాక కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నకిరేకల్ పట్టణంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా దళితులకు అందాల్సిన హక్కులు సంపదను సమానంగా ఇవ్వాలన్నారు. సమాజంలో చిన్న చూపుగా చూసే దళితుల జీవితాల్లో వెలుగులు నింపి గౌరవం పెంచే విధంగా ప్రభుత్వాలు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వంగూరి వెంకన్న వి జమదగ్ని, డి ఎల్లయ్య పాల్గొన్నారు.

పలువురు కుటుంబాలను పరామర్శించిన వీరేశం సతీమణి పుష్ప

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ఇరువురు అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ఆయా కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పరామర్శించారు. పట్టణంలోని 11వ వార్డు కు చెందిన వీర్లపాటి కౌసల్య, పదో వార్డు చెందిన రావిరాల వినోద అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట స్థానికులు ఉన్నారు.

మార్చి 2 నుంచి దాసరినెమిలిపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-డిండి

మార్చి 2 నుంచి 6 వరకు దాసరినెమిలిపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాల గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్చి 2 నుంచి 6 వరకు దాసరినెమిలిపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాలలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రజలంతా భక్తి భావాన్ని పెంపొందించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలన్నారు. తద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రం, గంగిడి నరేందర్ రెడ్డి, గంగిడి కొండల్ రెడ్డి, పసునూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం

నవతెలంగాణ-వేములపల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శారదా దేవి బుధవారం ప్రకటనలో తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లు, ఓటరు జాబితా పై అఖిలపక్షం, ఎన్నికల అధికారి సమక్షంలో సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండల అఖిలపక్ష నాయకులు హాజరుకావాలని కోరారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండల కేంద్రంలో బుధవారం శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, పాషికంటి శ్రీనివాస్, కుమారస్వామి, ప్రభాకర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘ సభ్యుల అరెస్టు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగననలో మున్నూరు కాపులకు తగిన న్యాయం జరగలేదని, సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునివ్వగా.. బుధవారం ఆలేరు మున్నూరు కాపు సంఘం సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో ఆలేరు మున్నూరు కాపు సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి, ఎలగల అంజయ్య కోశాధికారి పత్తి రాములు, గౌరవ అధ్యక్షులు తోట మల్లయ్య, ఎలగల స్వామి, చిరిగే శ్రీనివాస్, కార్యదర్శులు లక్కాకుల ఉప్పలయ్య, ఎలగల వెంకటేష్‌లు ఉన్నారు.

గాంధీజీ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ - నాంపల్లి

మండల కేంద్రంలోని గాంధీజీ పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధులలో సీఎం కాన్వాయ్ లాగ పర్యటించడంతో సీఎం, మంత్రులు నిజంగా నాంపల్లికి వచ్చారా అని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. మంత్రులుగా నటించిన విద్యార్థులు త్వరలోనే నాంపల్లిలో బస్టాండ్ ఏర్పాటు, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెండు వరుసలలో ప్రధాన రోడ్ల లైటింగ్ తో ఏర్పాటు అవుతాయని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సామల వెంకటేశ్వర్లు, చిల్కూరి రామేశ్వరి, సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షల సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-చండూర్

లయన్స్ క్లబ్ ఆఫ్ చండూర్ సేవా వారి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సామగ్రిని లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట 320 ఈ రీజిన్ 4 ఆర్ సి గుడుపూరి వెంకటేశ్వరరావు సహకారంతో స్థానిక జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో దాదాపు 100 మంది విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు డిక్షనరీ స్కేలు పంపిణీ చేశారు. క్రీడా సామగ్రిని పీఎంజేఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల అందజేశారు. అనంతరం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ ఆర్సి రీజియన్ చైర్మెన్ గడ్డం ప్రదీప్ కుమార్, క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ చండూరు సేవ సంగు జానయ్య, కార్యదర్శి లతీఫ్ పాషా, ట్రెజరర్ వెంకటరెడ్డి, లవకుమార్, నాగరాజు, నెల్లూరి శ్రీనివాస్, జగదీశ్ లైన్ పెద్దలు పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్లు వాసంతి, రామలింగం , ఉపాధ్యాయులు సుధీర్, చందు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న వేముల పుష్ప

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బుధవారం రోజు ప్రారంభమైన శ్రీవారిజాల వేణుగోపాల స్వామి కళ్యాణ మహొత్సవంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నార్కెట్పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సట్టు సత్తయ్య వేముల నరసింహ మిట్ట శేఖర్ రెడ్డి తెలుసూరి నరసింహ దూదిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకునికి నివాళులు

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చేపూరి బాబురావు రోడ్డు ప్రమాదంలో గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం చనిపోయారు. బుధవారం ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ సాంస్కృతిక కళాకారుని,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్పక్క ఆమె వెంట మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ కందిమల్ల శివ పాల్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు జడల చిన్న మల్లయ్య , ఏర్పుల పరమేష్, పొట్లపల్లి రవి, నూతి వెంకన్న ,తెల్జూరి సైదులు, ఏర్పుల దామోదర్, చంద్రయ్య పాల్గొన్నారు.

కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్‌ల నియామకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగంలో అసిస్టెంట్ కంట్రోలర్ గా డా ఎం రామచందర్ గౌడ్, కాంపిటీటివ్ ఎగ్జామ్ కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్ గా సోషల్ వర్క్ విభాగ అధిపతి, డా ఎస్ శ్రవణ్ కుమార్ ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఒక ఏడాది పాటు ఆ స్థానాల్లో సేవలు అందించనున్నారు. సహ అధ్యాపకుల నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

లింగయ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన కనకటి లింగయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన నార్కట్‌పల్లి పట్టణ రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తిచేయాలని మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆగిపోవడంతో మండల ,పట్టణ ప్రజల ప్రమాదాలలో ఇప్పటికే కొంతమంది కాళ్లు చేతులు విరిగినాయని బస్సు డిపో వద్ద ఇరుకుగా ఉంది రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని పేర్కొన్నారు. దుమ్ము ధూళితో వ్యాపారులు ప్రజలు ప్రయాణికులు అనారోగ్యం పాలవుతున్నారని తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోతే ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చిరుమర్తి యాదయ్య, చింతపల్లి బయన్న, వెంపటి శ్రీనివాస్, మేడ బోయిన శ్రీనివాస్, లింగాల యాదయ్య, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, గూడూరు అంజిరెడ్డి, మునుకుంట్ల గణేష్ , నడింపల్లి శ్రవణ్, బొల్లెద్దు రామలింగం, పుల్లెంల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్



నవతెలంగాణ-భువనగిరి

అద్దె భవనాల్లో సమస్యలతో కునారిల్లుతున్న మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలని నిర్మించాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రం నాగిరెడ్డిపల్లి మైనారిటీ గురుకులాన్ని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన మైనార్టీ గురుకులాలు దశాబ్దకాలం కావస్తున్నప్పటికీ నేటికీ అద్దె భవనాల్లో సమస్యలతో కునాల్లుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల భవనం ప్రహరీ గోడ లేకుండా పట్టణానికి దూరంగా ఉండడం వలన తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించడం కోసం వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. జిల్లా అధికారులు గురుకులం, సంక్షేమ హాస్టల్లో జిల్లా స్థాయి అధికారులు నిద్ర చేయాలని మొక్కుబడి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆ హాస్టల్లో ఉన్న పరిస్థితులు అక్కడ సమస్యలను గుర్తించి జిల్లా కలెక్టర్ గారికి నివేదించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ప్రస్తుత జిల్లా కేంద్రంలోని గురుకులం భవనంలో 352 మంది విద్యార్థులకు 16 బాత్రూంలు మాత్రమే ఉన్నాయన్నారు. అవి కూడా మలవిసర్జన చేసే బాత్రూంలోనే స్నానం చేయవలసిన పరిస్థితులు దాపురించాయన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ మైనార్టీ గురుకులాన్ని సందర్శించి అదనపు మరుగుదొడ్లు స్నానాల గదులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ గురుకులంలో బోధన సిబ్బంది కొరత ఉందని చాలాకాలంగా సిబ్బంది నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. నాన్ టీచింగ్ సిబ్బంది అందరికీ రూ.18 వేల కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులను కలిసి మాట్లాడి ఉన్నప్పుడు అనేక సమస్యలను బృందం దృష్టికి తీసుకువచ్చారు కంప్యూటర్ ల్యాబ్ లో కంప్యూటర్ల కొరత ఉందన్నారు. మరికొన్ని కంప్యూటర్లు కేటాయించాలన్నారు. సెక్యూరిటీ గార్డులు ఇద్దరు మాత్రమే ఉండడం వలన ఎవరికైనా అత్యవస పరిస్థితి వచ్చి విధులకు రాని పరిస్థితులలో సమస్య అవుతుందన్నారు. అదనంగా ఒక సెక్యూరిటీగార్డ్ నియమించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే లతీఫ్ ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యూసుఫ్ ఆవాజ్ జిల్లా నాయకులు ఎండి సలీం ఎండి సాజిద్ ఎండి నిహాల్ పాల్గొన్నారు.

ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకూ అండగా ఉంటాం



- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని ఎమ్మెల్యే బిఎల్ ఆర్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలైన అవంతిపురం, ఆలగడప, రాయినిపాలెం, కల్వపెల్లి, ఉట్లపల్లి, తకెళ్ళ పాడు, తడకమళ్ళ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలను నాయకుల సమస్యలను, కార్యకర్తలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి, నాయకులకు బలమైన పునాదులు లాంటి వారు కార్యకర్తలని చెప్పారు. అలాంటి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క నాయకుడిదన్నారు. పార్టీ కోసం కట్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తను గుర్తించి వారికి అండగా ఉంటామని చెప్పారు. సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న లిఇందిరమ్మ ఇళ్ల, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాలనులి అర్హులైన ప్రతీ పేద వాడికి అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ఏవిధంగా కష్టపడి పనిచేసారో అదే విధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా పని చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్, గాయం ఉపేందర్ రెడ్డి, బసవయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత సమాజం కోసం కృషి చేద్దాం



నవతెలంగాణ-చిట్యాల

శాంతియుత సమాజం కోసం కృషి చేద్దామని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ అన్నారు. చిట్యాల పట్టణంలోని వారి స్కూల్ లో బుదవారం జరిగిన వైట్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుపు రంగు శాంతి కి చిహ్నమని, శాంతిని కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. శాంతి యుతమైన వాతావరణాలు లేకపోవడం కారణంగానే సమాజంలో హింస పెరిగిపోతుందని, శాంతి యుత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బెలూన్ లు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శాంతి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్ది పద్మ, షేక్ షమీం, ఏం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎస్ మాధవి, జుబేదా, కే మౌనిక, సిహెచ్ .ప్రసన్న, ఎస్ .కీర్తి, బి .కన్నయ్య బి .స్వప్న, జె .శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణానికి చెందిన కాసర్ల నర్సయ్య గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. తోటి ఎలక్ట్రిషన్ మిత్రుడు ఇబ్బంది తెలుసుకున్న తెలంగాణ ప్రయివేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తోట శ్రవణ్‌కుమార్ బుధవారం వారి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యూనియన్‌లో సభ్యత్వం తీసుకుని భవన నిర్మాణ కార్మిక శాఖలో లేబర్ కార్డు తీసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు షేక్ మహిమూద్ ఆలీ, బరిశెట్టి శ్రీనివాస్, షేక్ నబీ, బరిశెట్టి సోమయ్య, పొరెడ్డి విఠల్ రెడ్డి , గంజి రవి,షేక్ షఫీ, గండ్ర రమేష్ తదిరులు పాల్గొన్నారు.